ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 01, జనవరి 2023 | 16 పేజీలు

## పర్ణశాలలో ముక్కోటి ఏర్పాట్లు



16లో...

# సరికొత్త ఆశలతో.. 2023

## నూతన సంవత్సరంలోకి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం అర్ధరాత్రి వరకు ఆడిపాడి చిందులేసి సరిగ్గా 12 గంటలు అవగానే నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విందులూ, వినోదాలతో నూతన సంవత్సరాని కి స్వాగతం చెప్పారు. పాత సంవత్సరానికి బైబై అంటూ... కొత్త సంవత్సరా నికి స్వాగతం పలుకుతూ వేడుకల్లో మునిగి తేలారు. మహిళలు, యువతులు తమ ఇళ్లముందు రంగురంగుల రంగవల్లులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు తమకు వచ్చిన ముగ్గులను ఎంపిక చేసుకొని రంగులద్దారు. రెస్టారెంట్‌లు, బార్‌లు, వైన్‌షాపులు అన్ని కిక్కిరిసిపోయాయి. కొత్తగూడెం, ప్రభాతవార్త



- వెల్‌కం టూ 2023... గుడ్ బై టూ 2022
- వైభవంగా నూతన సంవత్సర వేడుకలు
- చిందేసిన యువత
- స్వీట్లు, కేక్‌లకు భారీ గిరాకీ

2 లో..

భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శనివారం శ్రీస్వామి వారు వైకుంఠ ఏకాదశిఅధ్యయనోత్స వాలను పురస్కరించుకుని దశవతారాలలో భాగంగా 9వ రోజున శ్రీకృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం అర్చకులు,అధికారులు ఉదయాన్నే మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ శ్రీకృష్ణావతారంలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి ఉత్సవ మూర్తులను బేడా మండపంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు స్వామివారిని ఉదయం నుండి దర్శించుకుని తరించారు. అనంతరం ఊరేగింపుగా శ్రీస్వామివారి కళ్యాణం జరిగే మిథిలాస్టేడియంకు తీసుకుని వచ్చారు. శ్రీకృష్ణావతారంలో ఉన్న భద్రాద్రి రాముడిని భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నులారా వీక్షించారు. మహారాజభోగం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం తిరువీధి సేవ జరిగింది. సాంస్కృతిక



## శ్రీకృష్ణావతారంలో దర్శనమిచ్చిన..
# రామయ్య



- భక్తులను ఆకట్టుకున్న సాంస్కృతిక నృత్య ప్రదర్శన
- నేడు కడు వైభవంగా భద్రాద్రి రామయ్య తెప్పోత్సవం

2 లో..



## ముదిగొండ లాంటి మరో భూ పోరాటానికి
# సమాయత్తం

ఖమ్మం, డిసెంబర్ 31, ప్రభాతవార్త ః
ఆహార భద్రతను దెబ్బతీసి కార్పొరేట్ల చేతుల్లో వ్యవసాయాన్ని పెట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఖమ్మం జిల్లా ముదిగొండలో జరిగిన భూ పోరాటం తరహాలోనే మరో ఉద్యమానికి సమాయత్వం అవుతున్నట్లు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యు) జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. కార్పొరేట్ సేద్యం దేశానికి అత్యంత ప్రమాదకరమన్నారు. కార్పొరేట్ వ్యవసాయం అంటే ధనికుల సాగు ఒక్కటే కాదు.... ఇప్పుడు ఇది ఆంద్రాని వ్యవసాయం భరత ఆహార సంస్థ (ఎఫ్సీఐ)ని రద్దు చేస్తున్నామని ఆదానికి సంకేతం ఇవ్వడమే కాకుండా రూ. వేల కోట్లు గోదాంల నిర్మాణానికి సైతం రుణాలిచ్చారని ఆరోపించారు. భారత వ్యవసాయాన్ని కాపాడుకోవడంతో పాటు ఆహారాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ వ్యవసాయ

2లో...

- వ్యవసాయ కార్మిక సంఘం పార్టీ కాదు
- రాజకీయాలకు అతీతం
- జర్నలిస్టుల సమస్యలపైన మహాసభల్లో తీర్మానం
- విలేకరుల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్
- ముగిసిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు

# సరికొత్త ఆశలతో..

(మొదటి పేజీ తరువాయి..)

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం అర్ధరాత్రి వరకు ఆడిపాడి విందులేసి సరిగ్గా 12 గంటలు అవగానే నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విందులూ, వినోదాలతో నూతన సంవత్సరానికి స్వాగతం చెప్పారు. పాత సంవత్సరానికి బైబై అంటూ... కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఒకరికొకరు వేడుకల్లో మునిగి తేలారు. మహిళలు, యువతులు తమ ఇళ్లముందు రంగురంగుల రంగవల్లులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు తమకు వచ్చిన బెస్ట్ ముగ్గులను ఎంపిక చేసుకొని రంగులద్దారు. రెస్టారెంట్లు, బార్లు, వైన్‌షాపులు అన్ని కిక్కిరిసిపోయాయి. కొత్తగూడెంలోని చిన్నబజార్, పెద్దబజార్, ఎంజీరోడ్ ఇలా అన్ని ప్రాంతాలు కొనుగోళ్లతో సందడిగా మారాయి. పూల దుకాణాలు, బేకరీ షాపులు, కూల్‌డ్రింక్ షాపులు అన్ని ప్రత్యేక ఆఫర్లు ప్రకటించడంతో కొనుగోళ్లు భారీగా పెరిగాయి. కేక్‌లు, బిర్యానీ పాయింట్ల వద్ద జనం క్యూ కట్టారు. పండుగ స్పెషల్ ఆఫీసర్లు ప్రకటించడంతో ఎవరికి వారు కొనుగోలు చేసుకొని వెళ్లారు. బిర్యాని రూ.120కే వస్తుండటంతో ఎగబడి మరీ జనం కొనుగోలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంత బిజీగా ఉన్నా కానీ రాత్రి వేళలో మాత్రం కాలనీ వారు, అపార్ట్‌మెంట్‌లలో ఉండే వారు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఇలా అందరూ ఒకచోట చేరి డీజే పాటలకు స్టెప్పులేశారు.

**– చరిత్ర ఏం చెప్తుందంటే...**

క్రీస్తు పూర్వం 45వ సంవత్సరంలో జూలియస్ సీజర్ జూలియన్‌క్యాలెండర్‌ను ప్రవేశపెట్టారు. ఈ క్యాలెండర్ సూర్యుని చుట్టూ భూమి తిరగడానికి పట్టే సమయం ఆధారంగా దీన్ని రూపొందించాడు. క్యాలెండర్‌ను ప్రవేశపెట్టేటప్పుడు సంవత్సరానికి మొదలు పెట్టే రోజును సీజర్ ఎంచుకోవాల్సి వచ్చింది. రోమన్లకు జనవరి ఎలా ప్రముఖమైంది. ఈ దేవత జనస్ పేరిట ఏర్పడిన నెల అది. రోమన్లు ఆరాధించే జనస్‌కు రెండు తలలు. ప్రారంభ దేవత అని కూడా అంటారు. అందుకే రోమన్లు జనవరి నెలను ఎంచుకున్నారు. అయితే 5వ శతాబ్దంలో రోమన్ల సామ్రాజ్యం పతనమై ఆ స్థానంలో క్రైస్తవం అధికారం చెలాయించింది. అప్పట్లో జనవరి 1వ తేదీ అన్యమత సంప్రదాయంగా చేసేవాళ్లు. చాలా క్రైస్తవ దేశాలు కొత్త సంవత్సరాది మార్చి 25వ తేదీ కావాలని కోరుకున్నాయి. కానీ పోప్ 13వ గ్రెగోరీ 16వ శతాబ్దంలో గ్రెగోరియన్ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టారు. క్రైస్తవ దేశాల్లో కూడా కొత్త సంవత్సర దినోత్సవాన్ని జనవరి 1వతేదీగా పునరుద్దరించారు. అయితే క్యాథలిక్ చర్చిలతో సంబంధం లేని ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన ఇంగ్లండ్ మాత్రం 1752వ సంవత్సరం వరకు కొత్త సంవత్సర దినోత్సవాన్ని మార్చి 25నే జరుపుకుంటూ వచ్చింది. అయితే 1752లో దేశ పార్లమెంట్ ఒక చట్టం తీసుకొచ్చింది. యూరప్‌తో పాటుగా ఇంగ్లండ్ కూడా కొత్త సంవత్సరాన్ని జనవరి 1వ తేదీన జరుపుకున్నట్లు చేసింది. ప్రస్తుతం చాలా దేశాలు గ్రెగోరియన్ క్యాలెండర్‌నే ఉపయోగిస్తున్నాయి. అందుకే ప్రతీ ఏటా డిసెంబర్ 31వ తేదీన రాత్రి నుంచి ఈ సంబరాలు మొదలు అవుతాయి. ఆ రోజున స్నేహితులు, బంధువులు అందరూ కలుసుకొని విందు వినోదాలు ఆటపాటలతో కాలం గడుపుతారు. రాత్రి 12 గంటలకు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటారు.

**– పండుగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్, ఎస్పీ**

జిల్లా ప్రజలకు కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, ఎస్పీ వినీత్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి సహకారంతో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలులో మన జిల్లాను అభివృద్ధిలో రోల్ మోడల్‌గా నిలిపేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రతీ కుటుంబంలో ఆనందం, సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# ముదిగొండ లాంటి మరో భూ పోరాటానికి సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి..)

కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభల ముగింపు సందర్భంగా శనివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... రాజ్యాంగం ప్రకారం కేంద్రం విధానాలు ఉంటున్నాయా...? అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాశారా....? అని అనుమానం కలిగే విధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. భారత రాజ్యాంగం ఉండాలని తాము కోరుకుంటుంటే దాని స్థానంలో ఆర్ఎస్ఎస్ ఏజెండా ఉండాలని తాము కోరుకుంటోందన్నారు. రాష్ట్రపతి భద్రాచలం వస్తే ప్రజాసంఘాల నాయకులు ఆమెను కలవకుండా వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ వర్కింగ్ కమిటీ మెంబర్ మచ్చా వెంకటేశ్వర్లును నిర్భందించడంపై మండిపడ్డారు. పోడు భూములపై రాష్ట్రపతి స్పందించి ఉంటే బాగుండన్నారు. రాజ్యాంగ ప్రథమ పౌరులిగా ఉన్న రాష్ట్రపతి విదులను సైతం బీజేపీ ఆటంక పరుస్తుందన్నారు. అంటరానితనం నిర్మూలనకు కేరళలో దళిత పూజారులుగా నియమించాలని ఇదే స్పూర్తితో తమిళనాడులోనూ నియమించిన విషయాన్ని ప్రస్తావించారు. వ్యవసాయంలో సాధించిన సమృద్ధిని దెబ్బతీసేందుకు ఆహారధాన్యాలపై ఆదిపత్యం లేకుండా చేయాలని ప్రయత్నిస్తోందన్నారు. కార్పోరేట్ వ్యవసాయం దేశానికి ప్రమాదకరమన్నారు. దీనిలో భాగంగా తెలంగాణలో 4దశల్లో కాంపెయిన్ ఉంటుందన్నారు. దేశవ్యాప్తంగా 10కోట్ల కుటుంబాలను కలవాలని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. తెలంగాణలో కనీసం 75లక్షల కుటుంబాలను కలవాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. నెల రోజుల పాటు పాదయాత్రలు చేస్తూ కార్పోరేట్ వ్యవసాయాన్ని రద్దు చేయాలని భారత వ్యవసాయ కార్మికులు కాపాడుకోవాలి. కార్మిక కోడ్లు రద్దు కావాలని డిమాండ్‌తో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. మార్చిలో దేశవ్యాప్తంగా విస్తృతంగా సభలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఏప్రిల్ 5న లక్షల మందితో మార్చి టూ పార్లమెంట్ చేపడుతున్నట్లు చెప్పారు. వ్యవసాయం, భూములు, ఉపాధిహామీని కాపాడుకోవడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రాంతీయ పార్టీల వైఖరిపైనా ఈ సభలో చర్చిస్తున్నామన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాజకీయ పార్టీ కాదని, కానీ రాజకీయాలకు తాము అతీతం కాదన్నారు. తమ సంఘం ప్రధాన కర్తవ్యాల్లో కేంద్రంలో బీజేపీని ఓడించటం ఒకటన్నారు. ప్రాంతీయ పార్టీలు వ్యవసాయ కార్మికుల కొనుగోలు శక్తిని పెంచే చర్యలు చేపట్టడం లేదన్నారు. వ్యవసాయ కార్మికుల కొనుగోలు శక్తిని పెంచే చర్యలు చేపట్టడం లేదన్నారు. 2ఎకరాల భూమి ఇవ్వండి. రూపాయి బియ్యాన్ని వ్యవసాయ కార్మికులు వదులుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికి తెలంగాణలో 28శాతం భూమి 2శాతంగా ఉన్న ధనికుల చేతిలో ఉందన్నారు. హైదరాబాద్‌లో ఉన్న కంపెనీకి ఖమ్మం జిల్లాలో 5ఎకరాలు ఎందుకు ఉండాలని ప్రశ్నించారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న 5లోల ఎకరాలు ప్రస్తుతం రాజకీయ నాయకులు, పెట్టుబడిదారులకు చెందిన కంపెనీల చేతిలో ఉన్నాయన్నారు. కేసీఆర్, జగన్ కంపెనీలకు భూములు ఇస్తారా...? పేదలకు భూములు ఇస్తారా...? తేల్చాలని నిలదీశారు. ఏప్రిల్ 5న తర్వాత గాని, ఆలోపు గాని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ముదిగొడ తరహా మరో భూ పోరాటనికి సిద్ధం చేస్తున్నామని తెలిపారు. భూ పోరాటాలు, ఇండ్ల స్థలాల పోరాటాలు, కూలీ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం భూమిని పంచుతుందా....? లేక తమని పంచుకోమంటారా...? అని ప్రశ్నించారు. జర్నలిస్టుల సమస్యలపైనా మహాసభలోచర్చించినట్లు తెలిపారు. కేసీఆర్ వెంటనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. సాగుదారులకే రైతుబంధు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ కూలీలకు కూలిబందు పెట్టాలని డిమాండ్ చేశారు. 58,59జీవో ప్రకారం సాదా బైనామా మీద కొనుగోలు చేసిన భూములకు కూడా పట్టాలివ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు నాగయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రంలో డబుల్ బెడ్ రూం ఇండ్లకు 40లక్షల దరఖాస్తులు వస్తే ఇప్పటివరకు 36వేలు మాత్రమే ఇచ్చారన్నారు. రాష్ట్రంలో 30లక్షల మందికి ఇండ్ల స్థలాలు లేవన్నారు. పేదలందరికి భూములు పంచాలి, కనీస వేతనాల చట్టాన్ని సవరించాలి, రూ. 600లు కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐఎడబ్ల్యుయు కేంద్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, నారి ఐలయ్య, రైతు సంఘం రాష్ట్ర నాయకులునున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నవరపు కనకయ్య, సీఐటీయు నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా**

*భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

జిల్లాలోని ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసే దిశగా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో గ్రామీణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు అవసరమైన స్థలాల ఎంపికపై తహసీల్దార్‌లతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 241 గ్రామాల్లో గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 212 గ్రామాల్లో సంబంధిత స్థలాలను ఎంపిక చేశామని, మరో 20 చోట్ల ప్రక్రియ తుది దశకు చేరుకుందని, మరో 9 చోట్ల ఎంపిక చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువకులు, విద్యార్థులకు మానసిక శారీరక ఎదుగుదల కోసం క్రీడా ప్రాంగణాలు ఉపయోగపడతాయని, ఇందు కోసం ఎకరం భూమిని గుర్తిం చాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థల సేకరణ విషయంలో ఇబ్బ ందులు ఎదురైతే వాటి పరిష్కారంకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను 15 రోజు లలో పూర్తి చేయాలని తహసీల్దార్‌లను ఆదేశించారు.

# శ్రీకృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన భద్రాద్రి రాముడు

(మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమాలలో భాగంగా మధ్యాహ్నం హరికథ కాలక్షేపాన్ని నిర్వహించారు.

**–భక్తులను ఆకట్టుకున్న సాంస్కృతిక నృత్యప్రదర్శన**

శ్రీసీతారామచంద్రస్వామి వారి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా రాష్ట్ర నలుమూలల నుండి అనేక మంది సాంస్కృతిక నృత్యకళాకారులు, హరికథ కళాకారులు, కోలాట కళాకారులు, అధ్యాయనోత్సవాలలో పాల్గొని వారి కళాకృతులతో భక్తులను ఆకట్టుకుంటున్నారు. శనివారం ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సతీమణి బృందం నృత్యప్రదర్శన చూపరులను మంత్రముగ్దులను చేసింది.

**–నేడు కడువైభవంగా భద్రాద్రిరామయ్య తెప్పోత్సవం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగమైన 10వ రోజు స్వామి వారిని భక్తులు పారవశ్యంతో ఉప్పొంగేవేళ స్వామివారిని గోదావరిలో ఆనందవిహారం చేస్తారు. నేడు ఆదివారం సాయంత్రం పొద్దుపోయిన తరువాత అర్చకులు స్వామివారిని ప్రత్యేక అలంకరణ చేసి పల్లకీపై ఊరేగింపుగా గౌతమీనది తీరానికి తీసుకుని వెళ్తారు. ఈ ఊరేగింపు ముందులో మేళతాళాలు, కోళాటాలు, వేదపండితుల మంత్రోచ్ఛరణాల, భక్తుల జయజయ ధ్వానాల నడుమ స్వామి వారిని ఊరేగింపుగా గోదావరి నదీతీరానికి తీసుకుని వెళ్తారు. పుణ్యగోదావరిలో దేవస్థానం అధికారులు ప్రత్యేకంగా అలంకరించిన తెప్పపై స్వామి వారు విహరిస్తున్నంత సేపు వేలాదిమంది భక్తులు కన్నురాలా చూసి తరిస్తారు. ఇదే సమయంలో సాంప్రదాయబద్దంగా దేవస్థానం అధికారులు కొనసాగిస్తున్న మందుగుండు సామాగ్రి కాల్చడం ద్వారా ఆకాశంలో మెరుపెట్లు కొలిపే వెలుతూరులను, రకరకాల ధ్వనులను భక్తులను ప్రత్యేక ఆకర్షణకు గురిచేస్తాయి. ఇప్పటికే గౌతమీ నదీ తీరం మొత్తం ప్రత్యేక విద్యుత్ కాంతులతోను, పూలతోను సర్వసుందరంగా, స్వామి వారి ఊరేగింపు కొరకు ముస్తాబు చేయడం జరిగింది.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర

*రేగొండ, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..రూ.12లక్షల62వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను 34మంది లబ్దిదారులకు అందజేశారు. అదేవిధంగా చెన్నాపురం గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ క్రియాశీలక కార్యకర్త కునూరు శ్రీనివాస్ వృత్తిరిత్యా తాటి చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు కిందపడి మరణించగా భారత(తెలంగాణ) రాష్ట్ర సమితి పార్టీ ద్వారా వచ్చిన రూ. 2లక్షల ఆర్థిక సహాయంను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పున్నం లక్ష్మీ-రవి, మండల ప్రత్యేకాధికారి సామిల్, ఎంపిడిఓ జి.సురేందర్ గౌడ్, తాసీల్దార్ షర్ఫుద్దీన్, పిఏసిఎస్ ఛైర్మన్ విజ్జన్ రావు, సీనియర్ నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, అమ్ముల రాజయ్య, చింతం కిరణ్, రఘుసాల తిరుపతి, బాధితుల కుటుంబ సభ్యులు, వివిధ గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బందితో కలెక్టర్ ఆత్మీయ సమ్మేళనం

**ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**

*ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*

ములుగు గ్రామపంచాయతీ సిబ్బంది పనితీరు మెరుగ్గా ఉందని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అభినందనలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని గ్రామపంచాయతి ఆవరణలో సర్పంచ్ బండారి నిర్మల అధ్యక్షతన నిర్వహించిన పంచాయతీ సిబ్బంది అధికారులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారికి గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలకమండలి సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది పనితీరు మెరుగ్గా ఉందని సిబ్బంది ఆరోగ్యాలను కాపాడుకుంటూ పనిచేయాలని ఆయన అన్నారు. గ్రామ పంచాయతీ డంపింగ్ యార్డు కోసం అదనంగా స్థల సేకరణ చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కలెక్టర్ గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి సహపంక్తి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య, డివిజన్ పంచాయతీ అధికారి దేవరాజు, మండల అభివృద్ది అధికారి ఇక్బాల్, గ్రామపంచాయతీ కార్యదర్శి సిరంగి మహేందర్, ఉపసర్పంచ్ వంగ సుమలత, పాలకమండలి, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య ప్రముఖుడు మేళ్ళచెరువు రంగారావు మృతి

నేలకొండపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

ఆర్యవైశ్య ప్రముఖుడు మేళ్ళచెరువు రంగారావు (80) శనివారం అనారోగ్యంతో నేలకొండపల్లిలోని స్వగృహం నందు మృతి చెందారు. మృతుడు రంగారావుకు ముగ్గురు కుమారులు, భార్య ఉన్నారు. మృతుడు రంగారావు చిన్న కోడలు మేళ్ళచెరువు అరుణ ప్రస్తుతం ముజ్జుగూడెం ఎంపిటిసి మెంబర్‌గా పని చేస్తున్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందర్‌రెడ్డి మృతుడు మేళ్ళచెరువు రంగారావు భౌతికకాయంను సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అలాగే, ఇటీవల మాతృవియోగంకు గురైన స్థానిక మజీద్ కమిటీ అధ్యక్షుడు షేక్.జమాల్‌ను శాసనసభ్యుడు కందాళ ఉపేందర్‌రెడ్డి పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్తా రమేష్, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు



కొత్తా జనార్ధన్‌రావు, గెల్లా జగన్‌మోహన్‌రావు, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ ఛైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్థానిక వివిధ దేవాలయాల ఛైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, బాజా నాగేశ్వరరావు, కూరాకుల నాగేశ్వరరావు, నేలకొండపల్లి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, గార్లపాటి నర్సింహరావు, అనగాని నర్సింహరావు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, మోర మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, ఆదాం తదితరులు పాల్గొన్నారు.



**తమ్మినేని నివాళులు**

సిపిఎం పార్టీ సానుభూతిపరుడు, ఆర్యవైశ్య ప్రముఖుడు మేళ్ళచెరువు రంగారావు శనివారం నేలకొండపల్లిలోని స్వగృహం నందు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెలిసిన వెంటనే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మృతుడు రంగారావు భౌతికకాయంను సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. మృతుడు మేళ్ళచెరువు రంగారావుకు నివాళులు అర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యవర్గసభ్యుడు, సిపిఎం పాలేరు నియోజకవర్గం ఇంఛార్జ్ బండి రమేష్, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మండదపు మురళీకృష్ణ, ఎడ్ల తిరుపతిరావు, సామాల మల్లికార్జున్ తదితరులు నివాళులు అర్పించారు.

## నేరాలు-దారుణాలు

### ఆర్టీసి బస్సుకింద పడి వ్యక్తి మృతి



మణుగూరు రూరల్,డిసెంబర్ 31 ప్రభాతవార్త:

మృత్యువు ఎటువైపు నుంచి ఎప్పుడు ఎలా వస్తుందో చెప్పడం కష్టం.అప్పటి వరకు చక్కగా మాట్లాడిన వారు నిముషాల వ్యవధిలో విగత జీవిలుగా మారుతుంటారు. ఇలాంటి దుర్ఘటన మణుగూరు సురక్షాబస్టాండ్‌లో శనివారం చోటు చేసుకోంది. ప్రమాదవశాత్తు ఆర్టీసి బస్సు కింద పడి భూపాల్‌పల్లికి చెందిన జీడుల రాజ్‌కుమార్(45) మృతి చెందాడు. మృతుడి భార్య లావణ్య తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లికి చెందిన తాము శుక్రవారం మణుగూరు పివీ కాలనీ తమ బంధువుల ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణంలో సురక్షాబస్టాండ్ వద్ద బస్సు కోసం ఎదురు చూస్తున్నామన్నారు. ఇంతలో భూపాలపల్లి వెళ్లే బస్సు ప్లాట్‌ఫామ్ పైకి రావడంతో ఒక్కసారిగా బస్సు కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు సీట్ల కోసం పరుగులు తీశారని రద్దీ ఎక్కువగా ఉండటంతో తన భర్త రాజ్‌కుమార్ బస్‌లో సీటు ఆపే క్రమంలో బస్ వెనుక టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందారని మృతుడి భార్య ఆవేదన వ్యక్తం చేశారు. మృతుని బంధువుల రోదనలు అందరిని కంట తడి పెట్టించాయి. సంఘటన స్థలానికి చేరుకున్న మణుగూరు ఎస్సై రాజ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి స్వయంగా మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మణుగూరు ప్రభుత్వ వందపడకల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ప్రజావైద్యంపై నిర్లక్ష్య ధోరణిని విడనాడాలి

గుండాల, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావైద్యంపై నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలను అందించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వై సావిత్రి, పీవైఎల్ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ అజయ్ అన్నారు. శనివారం గుండాల మండలం మటన్‌లంక గ్రామంలో ఏర్పాటైన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో భాజపా, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజావైద్యంను పూర్తిగా నీరుగార్చేవిధంగా వ్యవహరిస్తున్నాయని వైద్యశాలల్లో కనీస వసతులు లేకపోవడం శోచనీయమన్నారు. అదే విధంగా డ్వాక్రా మహిళలకు రుణాలను మాఫీ చేసి వడ్డీ లేని రుణాలను అందజేయాలని, అభయహస్తం చెల్లించిన 60సంవత్సరాలు పైబడిన వారికి ఫించన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నాస్తికవాది నరేష్‌ను అరెస్టుచేయడం సరికాదని ప్రభుత్వం కేసు నమోదు చేయడం సరికాదని అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం బార్,




బెల్ట్‌షాపులను అర్ధరాత్రి వరకు నిర్వహించుకోవచ్చని ఆదేశాలను జారీ చేసి యువత ప్రాణాలతో చెలగాటమాడుతుందని ఈ విషయం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో పీవైఎల్, పీవోడబ్ల్యూ నాయకులు పూనెం కృష్ణ, కోరం ముత్తక్క, యనగంటి గణేశ్, ఈసం కృష్ణ, సనప సుగుణరావు, పూనెం కృష్ణ, ఈసం సుమలత, కల్తీ అశ్వినీ, ఈసం విజయ, ఆరెంశివారాణి, మోకాళ్ల పాపారావు, ఎట్టి శ్రీను, కుంజ దశరథరావు తదితరులు పాల్గొన్నారు.

### మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

బోనకల్ డిసెంబర్ 31, ప్రభాతవార్త :



మండల ప్రజలకి నూతన సంవత్సర శుభాకాంక్షలు. నూతన సంవత్సరం మీకు మీ కుటుంబ సభ్యులకు ఆనందం ఆరోగ్యం ఇవ్వాలని ఆశిస్తున్నానని ఎస్ఐ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరంలో మీరు ప్రార్థించినవన్నీ మీకు నెరవేర్చాలని ఆశిస్తున్నాను. మరొకసారి బోనకల్ మండల ప్రజలకు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడు ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం విజయం ఆరోగ్యం సాధించాలని కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత బాధను మరిచి ఆనందంలో సంతోషంతో కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టండి విష్ యు ఏ వెరీ హ్యాపీ న్యూఇయర్.

# నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే ఉపరితలగని నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని మహాశక్తి ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ మాలోత్ దిలీప్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జీవో నెం.34 ప్రకారం నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాల్సి నప్పటికీ 120 నిర్వాసిత కుటుంబాలలో కేవలం కొంత మందికే ఉద్యోగాలు కల్పించారని మరో 20కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు ఉద్యోగాల రావాలంటూ ఇప్పటికే అత్యున్నత



న్యాయస్థానాలను సైతం ఆశ్రయించామని న్యాయస్థానాలు సైతం తమకు అనుకూలంగా తీర్పునిచ్చాయన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ, మంత్రి సత్యవతి రాథోడ్‌ల చొరవతో నిర్వాసితులకు ఉద్యోగాలు వచ్చాయని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. మిగిలిన నిర్వాసితులకు సైతం ఉద్యోగాలను కల్పించి సింగరేణి యాజమాన్యం ఆ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం ఈ విషయంపై వెంటనే స్పందించాలని కోరారు. జనవరి 20వ తేదీ లోపు నిర్వాసిత నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించాలని లేని పక్షంలో జనవరి 30వ తేదీన ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భూక్య హరి, భూక్యదేవి, బానోత్ రవిచంద్ర, ధరావత్ కైలాష్‌బాయి, మాలోత్ కిరణ్, భరత్‌చంద్ర, మాలోత్ నందిని తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యం

నేరేడుచర్లరూరల్ ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యమని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆయన శనివారం నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో డిఎంఎఫ్‌టి రూ.10 లక్షలతో మేడారం నుండి అన్నారం వరకు రోడ్డు పనులకు, మన ఊరు, మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.23 లక్షలతో పాఠశాల అభివృద్ధి పనులకు, ప్రాథమిక పాఠశాలలో రూ.5 లక్షలతో ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పార్టీ కార్యకర్త నరేష్ భార్య లలిత కుటుంబసభ్యులకు రూ.2 లక్షల బీమా చెకు ను అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త ఇంటికి కెసిఆర్ పెద్ద దిక్కులా ఉన్నారని,పార్టీకి కార్యకర్తలే పునాది అని, కార్యకర్తల కోసం బిఆర్ఎస్ పార్టీ రూ.18 కోట్లను ఇన్సూరెన్స్‌గా చెల్లిస్తుందన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీని పటిష్టపరచడంలో కార్యకర్తల పాత్ర క్రియాశీలకమని పేర్కొన్నారు. బిఆర్ఎస్‌పార్టీ ప్రవేశపెట్టిన భీమాపథకంలో సభ్యత్వం తీసుకోవాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. హుజూర్ నగర్‌నియోజకవర్గంలో గతంలో జరగని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. శాశ్వత పనులతోపాటు అభివృద్ధి సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో గతంలో కన్నా అధికంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మమళ్ల జ్యోతిభిక్షం, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, వైస్‌ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు అరిబండి

## మూత్రశాలలను శుభ్రం చేసిన ఛైర్మన్

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా పబ్లిక్ టాయిలెట్స్‌ను స్వయంగా ఆయనే శుభ్రం చేశారు. శనివారం పబ్లిక్ టాయిలెట్స్‌ను ప్రజలు వినియోగించుకోవాలని ఎవరూకూడా బహిరంగ మలమూత్ర విసర్జన చేయకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్‌తోపాటు మున్సిపల్ కమిషనర్ అంకుశ్‌వలి కలసి బహిరంగా మూత్రశాలలను పరిశీలించి వాటిని స్వయంగా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేయడం వల్ల దుర్వాసన, దోమల బెడద, వివిధ జబ్బులు ప్రబలే అవకాశమున్నందునే ప్రభుత్వం ప్రత్యేకంగా పబ్లిక్ టాయిలెట్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి పబ్లిక్



టాయిలెట్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని పట్టణాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు సహకరించాలన్నారు. ఎవరైనా బహిరంగ మలమూత్ర విసర్జన చేస్తే వారిపై చర్యలు సైతం ఉంటాయన్నారు. ఈ సందర్భంగా పబ్లిక్ టాయిలెట్స్‌ను శుభ్రం చేసేందుకు కావాల్సిన పనిముట్లను సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




# కృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన పర్ణశాల రామయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారు శ్రీకృష్ణావతారంలో శనివారం భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామి వారికి పాశురం విన్నవించారు. విశేష ప్రసాద నివేదన, స్వామి వారి తిరువీధి సేవా తదితర కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా నిర్వహించారు. శ్రీకృష్ణవతారంలో ఉన్న స్వామి వారిని దర్శించుకునేందుకు పర్ణశాలకు వచ్చిన యాత్రికులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. దేవకీ వసుదేవులకు అష్టమ సంతానంగా అవతరించి, దుష్టులైన కంసుడు, నరకాసురుడు, శిశుపాలుడు మొదలైన వారిని





వధించి, ధర్మవర్తనులైన పాండవుల పక్షం వహించి, కురుక్షేత్ర సంగ్రామంలో ఉపనిషత్తుల సారాంశమైన భగవద్గీతను అర్జునునికి బోధించి మానవ ఆదర్శాలను, ధర్మాన్ని స్థాపించిన శ్రీమన్నారాయణుని పరిపూర్ణ అవతారం శ్రీకృష్ణావతారం. చంద్రగ్రహ బాధులున్నవారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభఫలితాలను పొందుతారని పురాణాలలో ఉంది. ఇదిలా ఉండగా జనవరి 01 ఆదివారం సాయంత్రం దేవాలయం సమీపంలో ఉన్న పవిత్రగోదావరి నదిలో శ్రీసీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో భవానీరామకృష్ణ, ఆలయ సూపరింటెండెంట్ శేఖర్, పలువురు అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పనులను పరిశీలించిన శ్రీధర్‌రెడ్డి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలంలోని ఎంపీపీఎస్ అంజనాపురం పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మన బడి పనులను రాష్ట్ర టిఎస్ఈడబ్ల్యూఐడీఎస్ ఛైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి శనివారం సందర్శించారు. అదేవిధంగా పిల్ల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. మన ఊరు మన బడి పూర్తిస్థాయిలో అయినందున పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అబినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాశాఖ అధికారి సోమశేఖర్‌శర్మ, సెక్టోరియల్ అధికారులు నాగరాజు, శేఖర్, సైదులు, సతీష్, ప్రధానోపాధ్యాయులు, అంజనాపురం సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న సహృదయ సేవా ఫౌండేషన్

-నిరుపేద కుటుంబానికి వైద్యఖర్చుల నిమిత్తం రూ.20వేలు ఆర్థిక సహాయం

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం సారపాకకు చెందిన బాజీ కుమార్తె ఎస్కే హుస్సేన్‌బీకు నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని లేదంటూ పాప ప్రాణాలకు ప్రమాదమని వైద్యులు సూచించారు. వైద్యంకు లక్షరూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలపడంతో నిరుపేద కుటుంబానికి చెందిన బాజీ కన్నీరుమున్నీరు అవ్వడంతో విషయం తెలుసుకున్న సహృదయ సేవా ఫౌండేషన్ ఫౌండర్ తల్లుబెల్లి సునీత రూ.20వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా బాజీ కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో మనం ఫౌండేషన్ ఫౌండర్ కుమ్మరపల్లి నాగరాజు, దిశ ప్రొటెక్షన్ సభ్యురాలు గంతకోరు ఉమా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 10కేజీల భారీ కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు, అధ్యాపకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో విద్యార్థులందరికి మేలు జరగాలని, విద్యార్థులు మంచి విజయాలకు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆహ్లాదంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసీతారామచంద్రస్వామివారికి పూజలు నిర్వహించిన ఉపసర్పంచ్ ఝాన్సీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం ఇస్కాన్ టెంపుల్ నుండి వచ్చిన శ్రీసీతారాముల రథం నాగినేనిప్రోలురెడ్డిపాలెం గ్రామంలో ఊరేగింపు నిర్వహించడం జరిగింది. ఈ రథయాత్రలో ఉపసర్పంచ్ యడమకంటి ఝాన్సీలక్ష్మీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు, తదితర పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## బకాయి వేతనాల కోసం జనవరి 3 నుండి హస్టల్ వర్కర్‌ల నిరవధిక సమ్మె

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

గిరిజన ఆశ్రమ పాఠశాలలో హస్టల్స్ కళాశాల అనుబంధ పీఎంహెచ్ హస్టల్స్ లో పనిచేస్తున్న డైలీవేజ్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు రావాల్సిన బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ జనవరి మూడో తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ అనుబంధ తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలో హస్టల్ డైలీవేజ్ అండ్ అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యద్శులు కే.బ్రహ్మాచారి ఏరాలాల్ తెలిపారు. పీఎంహెచ్ అవుట్‌సోర్సింగ్ వర్కర్లకు 22 నెలలుగా వేతనాలు లేవని డైలీవర్కర్లకు 8 నెలలుగా వేతనాలు, బకాయి ఉన్నాయని, ఇప్పటికే అనేకసార్లు గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి, కమీషనర్‌కు, జిల్లా కలెక్టర్‌కు, ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావుకు, ఎమ్మెల్సీ తాత మధులకు తదితర ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పించినా, అనేక పోరాటాలు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరి 3వ తేదీ నుండి సమ్మె జరుగుతుందని, సమ్మెకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు విద్యార్థి, ఉపాధ్యాయ, ఆదివాసీ, దళిత సంఘాలు సంఘీభావం తెలపాలని కోరారు. కాగా ఈ విషయమై ప్రభుత్వానికి తెలియజేయాలని కోరుతూ ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు, డిప్యూటీ డైరెక్టర్ రమాదేవీ, సీఐటీయూ ఆధ్వర్యంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు హస్టల్ డైలీవేజ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ వినతిపత్రాన్ని అందజేశారు. సీఐటీయూ భద్రాచలం పట్టణ నాయకులు నకిరికంటి నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సంధ్ర భూపేందర్, పాల్గొన్నారు.



## భోధనోపకరణాల మేళ


దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నతన, గిరిజన ప్రాథమిక, ఆశ్రమ పాఠశాలలోని ఉపాధ్యాయులంతా తయారుచేసిన బోధనాభ్యస ఉపకరణాల మండల మేళ ఆదివారం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఏజీహెచ్ఎస్ కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు ప్రారంభించారు. ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనోపకరణాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, ఎఫ్ఎల్ఎన్ మోడల్ అధికారి కే.వీ.కాంతారావు, ఎంఈవో సున్నం సమ్మయ్య, ఎంఆర్‌జీ ఏ.జే.ప్రభాకర్, పలువురు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పీలు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శించిన మేళలో ఉత్తమమైన వాటిని జిల్లాలో నిర్వహించే టి.ఎల్.ఎం మేళాకు పంపనున్నట్లు ఎంఈవో తెలిపారు.

## బిజేపీ ఆధ్వర్యంలో హీరాబెన్‌కు నివాళులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో ప్రధానమంత్రి మాతృమూర్తి హీరాబెన్ అకాల మరణానికి చింతిస్తూ ఆమెకు శ్రద్ధంజలి ఘట్టించారు. మండల పరిధిలోని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామంలో బిజేపీ మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బిజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న హీరాబెన్‌కు ఆత్మశాంతి కలగాలని ఆమె తెలిపారు. ఆమె అకాల మరణాన్ని చింతిస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి జెట్టి వెంకటరాజు, యువమోర్చా అధ్యక్షుడు ఏడుకొండలు, తాటిబోయిన శ్రీను, కాక రాంబాబు, తెల్లం చలపతి, మోతుకూరు రాధ, కణితి లక్ష్మి, కాటిబోయిన శ్రీను, అపకా శ్రీను, కుర్సం వసంతరావు, పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల వేగవంతంగా పూర్తి చేయాలి

### పట్టణంలో పనులను
### పరిశీలించిన జడ్పీ చైర్మన్ లింగాల



మధిర, డిసెంబర్ 31, (ప్రభాతవార్త) : పట్టణంలో పలు ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులను అధికారులను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు శనివారం ఆదేశించారు. మధిర పట్టణంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మదిర మున్సిపల్ చైర్మన్ మొండితోక లత, ఎంపీపీ మెండెం లలితతో కలిసి పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను ఆయన పరిశీలించారు. ముందుగా 100పడకల ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఇండోర్ స్టేడియం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణ పనుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మధిర నియోజకవర్గంలో 100ల కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణ నిర్మాణం ఆకాంక్షలో భాగంగా రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ల చొరవతో నియోజకవర్గంలో అభివృద్ధిపై దృష్టి సారించి ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ చిక్కి కృష్ణప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, మండల రైతుబంధు కన్వీనర్ చావా వేణు, పట్టణ పార్టీ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మండల పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కరరెడ్డి, నాయకులు మొండితోక జయకర్, వాసిరెడ్డి నాగేశ్వరరావు,మెండెం వెంకయ, కర్నాటి దుర్గా శ్రీనివాసరావు, కౌన్సిలర్లు ఇక్బల్, యన్నంశెట్టి అప్పారావు, కూన నరేందర్‌రెడ్డి, తాల్లూరి హరీష్‌బాబు, ముత్తవరపు ప్యారీ, అబ్బూరి రామన్, గద్దల రాజా, జిల్లేపల్లి బాబురావు, బట్టా గోవిందరాజు, శంకరాచారి, సహా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.




## టీఎస్‌యుటీఎఫ్ 2023 నూతన క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



ఎర్రుపాలెం, డిసెంబర్ 31, (ప్రభాతవార్త) : ఎర్రుపాలెం మండల అభివృద్ధి అధికార శ్రీనివాసరావుచే నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు అనుమోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని కోరారు. 317జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర మహాసభలు రంగారెడ్డి జిల్లాలో జనవరి 13,14వ తేదీల్లో నిర్వహించుతున్నారు. కావున బహిరంగ సభకు ఎక్కువ మంది ఉపాధ్యాయులు హాజరై రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండారు నాగరాజు, ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివారావు, కోశాధికారి లంకా నాగేశ్వరరావు, కార్యదర్శులు మహేంద్రకుమార్, సైదారావు, చిన్ని, నీలం అజయ్‌కుమార్, ఎం రవికుమార్, బండారుపల్లి రాజారావు, నంద్రు వెంకటేశ్వరరావు, నాగమణి, ఎస్ వెంకమ్మ, సీతారామలక్ష్మీ, పాండు ఏ రాము, శంకర్, రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాయన్నపేటలో ఉచిత మెగా క్యాంపు విజయవంతం



బోనకల్, డిసెంబర్ 31, (ప్రభాతవార్త) : పేదల ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాడిన మహోన్నత వ్యక్తి సీపీఐ సీనియర్ నాయకులు అమరజీవి తూము ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తామని బత్తినేని చారిట్రబుల్ ట్రస్ట్ సభ్యులు, ప్రకాశరావు తనయులు తూము రోషన్‌కుమార్ అన్నారు. మండలంలోని రాయన్నపేట గ్రామంలో బత్తినేని చారిట్రబుల్ ట్రస్ట్ సౌజన్యంతో మేఘశ్రీ హాస్పిటల్ వారు మెగా హెల్త్ క్యాంపును విజయవంతంగా శనివారం నిర్వహించారు. ఈ క్యాంపులో 150మంది పేషంట్లకు బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ క్యాంపులో మేఘశ్రీ హాస్పిటల్ వైద్యులు టీ పవన్‌కుమార్, టీ ప్రమోద్‌కుమార్, వి సాంబశివరావు, ఆర్ఎంపీడబ్ల్యుఏ టీఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండల్‌రావులు పేషంట్లకు వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు రోషన్‌కుమార్ మాట్లాడుతూ.... గత 2ఏళ్ళుగా బత్తినేని ట్రస్ట్ సౌజన్యంతో మండల కేంద్రంలో ప్రతి నెల మొదటి ఆదివారం బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించి రూ. 100లకే నెలకు సరిపడ మందులు అందజేయడం జరుగుతుందన్నారు. మండల కేంద్రానికి వెళ్ళలేని వృద్ధులకు గ్రామాల్లో వచ్చి బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు, సలహాలను అందజేస్తున్న మేఘశ్రీ హాస్పిటల్ వైద్యులను, సిబ్బందిని అభినందించారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు బత్తినేని ట్రస్ట్ అందించే వైద్య సేవలు వరం లాంటిదన్నారు. ముమ్ముందు మండలంలోని అన్ని గ్రామాల్లో ట్రస్ట్ సేవలు అందించనున్నారని తెలిపారు. ట్రస్ట్ ద్వారా అందించే వైద్య సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్, క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి ఆమర్నాధ్, కుప్పల నిఖిల్, హాస్పిటల్ సిబ్బంది యంగల గిరి, ఇవాంజిలిన్, నాగజ్యోతి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## బాబు మృతి పార్టీకి తీరనిలోటు

ఎర్రుపాలెం,డిసెంబర్ 31, (ప్రభాతవార్త) :



రాజుపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు నారాయణపురం గ్రామ తెలుగుదేశం నాయకుడు నున్నా వెంకటేశ్వరరావు (బాబు) మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు డా॥7 వాసిరెడ్డి రామనాథం శనివారం పేర్కొన్నారు. నారాయణపురంలో జరిగిన నున్నా వెంకటేశ్వరరావు (బాబు) దశదినకమ్మ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులతో కలిసి ఆయన పాల్గొని వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ.... రాజుపాలెం తొలిసొసైటీ అధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసి వెంకటేశ్వరరావు (బాబు) విజయం సాధించారని అన్నారు. సొసైటీ పరిధిలోని 7గ్రామాల రైతులకు రుణసౌకర్యం కల్పించి రైతులకు ఎరువులు, విత్తనాలు అందించడంలో ఆయన మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలు ఎంతో ఉన్నతమైనవని అన్నారు. వెంకటేశ్వరరావు మృతికి రాష్ట్ర పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ, తెలంగాన తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దోమందుల సామేలు, గూడూరు వెంకటేశ్వరరెడ్డి, గిరిజాల సత్యనారాయణ, బొగ్గుల సత్యనారాయణరెడ్డి, వీరమాచినేని నాని, వీరారావు, వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు గొల్లపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవతల పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదు




బోనకల్, డిసెంబర్ 31, (ప్రభాతవార్త) : ఒక నాస్తిక ఉన్మాది బైరి నరేష్ అయ్యప్ప స్వామి జన్మ రహస్యం పైన అనుచిత వ్యాఖ్యాలు చేయడంతో స్థానిక మండల కేంద్రంలో మండల అయ్యప్ప దీక్ష స్వాములు ఆధ్వర్యంలో అయ్యప్ప మహాధర్నాను నిర్వహించారు. బైరి నరేష్ అనే ఒక నాస్తిక ఉన్మాది హిందూ దేవతపైన, అయ్యప్ప స్వామి జన్మ రహస్యం పైన అలాగే అయ్యప్ప దీక్ష స్వాములు పవిత్రంగా చేసి మండల దీక్ష పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కోట్లాదిమంది హిందూ బంధువుల మనోభావాలను దెబ్బతీశారని, ఈ చర్యలకు బదులుగా బోనకల్ మండల అయ్యప్ప భక్త బృందం తీవ్రంగా ఖండిస్తూ బారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. భక్త బృందంలోని సభ్యులు బీసీ నాయక్, రావుట్ల సత్యనారాయణ, గంగుల పుల్లయ్య, గాలి దుర్గారావు ఇతర నాయకులు మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి జననం గురించి అవహేళన చేస్తూ మాట్లాడే వ్యక్తులు ముందు వారి జనన రహస్యం తెలుసుకోవాలని, ఏదో ఒక రకంగా వార్తల్లో నిలవాలనే దురుద్దేశ్యంతో అందరికి ఆరాధ్యులైన అంబేద్కర్ ఫోటోలు పెట్టుకుని ఇలాంటి పనికి మాలిన వాదనలు తెస్తూ 10మందిలో వాళ్ళు నాస్తికులుగా చెప్పుకోవడం నిజంగా పిచ్చితనమని అలాంటి వారు అంబేద్కర్ ఆశయాలను తూట్లు పొడుస్తున్నారని, అంబేద్కర్ ఆశయాలను తూచా తప్పకుండా పఠించేది అయ్యప్ప దీక్ష పద్ధతి విధానమని, భవిష్యత్తులో ఇతరులు ఎవరైనా హిందూ సమాజాన్ని గాని, హిందూ దేవతలను గాని, అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదని, దాడికి ప్రతి దాడి తప్పదని తీవ్రంగా హెచ్చరించారు. బైరి నరేష్ లాంటి ఉన్మాద నాస్తికులను అరికట్టాలంటే ఈ వ్యక్తిపై పీడీ యాక్ట్ కేస్ నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని అయ్యప్ప దీక్ష స్వాములు భారీ మానవహారాన్ని ప్రదర్శిస్తూ బోనకల్ ఖమ్మం సెంటర్లకు ప్రదర్శన ఇస్తూ నిరసన తెలిపారు. అనంతరం భారీ ఎత్తున హిందూ బంధువులు అయ్యప్ప స్వాములు అందరూ కలిసి కాలినడకన స్థానిక పోలీస్ స్టేషన్‌లో బైరి నరేషన్ పైన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశారు. తక్షణమే విచారణ చేపట్టి ఇలాంటి పిచ్చి ఉన్మాదులను సమాజం నుండి దూరంగా ఉంచేలా కఠిన శిక్షలు విధించాలని పోలీస్ శాఖ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్త బృందం సభ్యులు నరేష్ గురుస్వామి, రమణ గురుస్వామి, అప్పారావు గురుస్వామి, మహేశ్వరరావు గురుస్వామి, దాసు గురుస్వామి, స్థానిక హిందూ బంధువులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గతించిన ఏడాదికి ఘనంగా వీడ్కోలు

కామేపల్లి, (ప్రభాతవార్త): కామేపల్లి మండల ప్రజలు శనివారం గతించిన ఏడాదికి ఘనంగా వీడ్కోలు పలికారు.కోటి ఆశలతో కొత్త ఏడాదిలోకి ప్రవేశించేందుకు రాత్రంగా జాగరం చేసి ఆనందోత్సాహాలతో స్వాగతం పలికారు.2022లో జరిగిన సంఘటనలన్నీ ఒకసారి నెమరువేసుకుని కొత్త సంవత్సరంలోకి ప్రవేశించేందుకు రోజంతా ఉత్కంఠ భరితంగా ఎదురుచూసారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఒకరికొకరు ఆత్మీయా నురాగాలతో పరస ్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.స్వీట్లు,కేక్‌లను కూడా పంపిణీ చేసారు.తమ తమ గృహాలను శోభాయమానంగా అలంకరించుకుని ముంగిట్లో రంగులతో కూడిన రంగవల్లులనువేసారు.వివిధ ఆలయాల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.సెల్‌ఫోన్ వాట్సాప్‌ల ద్వారా ఎక్కువగా శుభాకాంక్షలు తెలిపారు.అయితే గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆయా కార్యక్రమాల ప్రాధాన్యత కొంత పెరిగింది.కాగా ఎస్ఐ అన్నం కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.వాహన తనిఖీలు కూడా నిర్వహించారు.కాగా ఎంపిడివో పివిఎస్ఎన్ గుప్తా,ఎంపీవో జీవిఎన్,తహశీల్దార్ కోట రవికుమార్,ఎవో బి.తారాదేవి,ఎపిఎం కట్టా సురేందర్‌బాబు,ఎంఇవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్లు రచ్చ శ్రావణ్‌కుమార్,వి.స్రవంతి,ఎపివో ఏ.శ్రీరాణి ప్రజలకునూతన సంవత్సరంను పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు.సాతానిగూడెం పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు,గ్రామస్తులు,పంచాయతీ సిబ్బంది,ప్రజాప్రతినిధులు గతించిన ఏడాదికి ఘనంగా వీడ్కోలుపలికారు.కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి ప్రవేశించారు.




# ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అధికార పక్షం వర్గపోరు

*కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*

ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అధికార పార్టీ నాయకులు వర్గపోరు నాటకాలాడుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలోఆయన మాట్లాడుతూ... మున్సిపల్ చట్టానికి విరుద్ధంగా అధికార పార్టీ కౌన్సిలర్ల భర్తలు కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి రెండు వర్గాలుగా విడిపోయి ప్రజాధానాన్ని దోచుకునేందుకు తప్ప ప్రజలపై ఏ మాత్రం వారికి ప్రేమ లేదని అన్నారు. పట్టణ ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు ఒకరిపై ఒకరు విమర్శలను చేసుకుంటున్నారని, ఆర్థిక లావాదేవీల పోరాటమే కానీ ప్రజా సమస్యలపై పోరాటం కాదని ఘాటుగా విమర్శించారు. దమ్ముంటే ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సవాల్ విసిరారు. ఈకార్యక్రమంలో నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్, ఆట శ్రీకాంత్, వంగా రవిశంకర్, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.




# బైరా నరేష్‌ను వెంటనే అరెస్టు చేయాలి : విశ్వహిందూ పరిషత్

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



బైరా నరేష్ అనే ఒక నాస్తిక వ్యక్తి ఒక మీటింగ్‌లో భాగంగా హిందూ దేవతలను ముఖ్యంగా అయ్యప్పస్వామిని ఇష్టం వచ్చినట్లు దూర్భాషలాడినందున ఆ బైరు నరేష్ అనే వ్యక్తిని వెంటనే అరెస్టు ఏసి కఠినంగా శిక్షించేలా చూడాలని విశ్వహిందూ పరిషత్ భద్రాచలం కమిటీ డిమాండ్ చేస్తూ పట్టణ పోలీసు అధికారులకు ఫిర్యాదును అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ ఉపాధ్యక్షులు త్రిబుల్ఎక్స్ చక్రవర్తి, తిరుపతిరావు, కార్యదర్శి కొదుమూరి సాయి, సహాయ కార్యదర్శి మేకల సిద్దార్థ్, భజరంగ్‌దళ్ సంయోజక ఏకే నాయుడు, సహ్ సంయోజక్ లక్ష్మీనారాయణ, ఫణి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల వల్ల ఆరోగ్యంగా ఉంటారు : ఎడవల్లి

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



క్రీడల వల్ల ఆరోగ్యంగా ఉంటారని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. బస్టాండ్ సెంటర్ రైటర్‌బస్తీలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం యువతకు ఆదర్శంగా నిలిచారు. వాలీబాల్, షటిల్ బ్యాట్‌లు, నెట్, కాక్స్ అడిగిన వెంటనే తక్షణం తెప్పించి వారికి అందించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శరీర దారుడ్యం, బలంగా తయారవుతారని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, సకినాల వెంకటేశ్వరరావు, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఉభయ రాష్ట్రాల సహాయ కార్యదర్శిగా కూరపాటి

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



మాలమహానాడు నూతన జాతీయ కమిటీ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రల నూతన కమిటీల ఏర్పాటు, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కొత్తగూడానికి చెందిన జిల్లా అధ్యక్షుడు కూరపాటి రవీందర్‌ను ఎన్నుకున్నారు. ఈ నెల 29వ తేదీన ఉండవల్లి రాజగృహ సమావేశ మందిరంలో జరిగిన సమాలోచన సభలో ఈ మేరకు ఆయనను నియమిస్తూ ప్రకటించారు. కన్వీనర్ సాదె దేవిడ్‌రాజ్ అధ్యక్షతన ఇది జరిగినట్లు ఆయన చెప్పారు.

# నరేష్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*




హిందూ దేవుళ్లను కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై పీడీయాక్టు నమోదు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పైడిపాటి రవీందర్, మాలోత్ గాంధీలు డిమాండ్ చేశారు. శనివారం లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణంలో జరిగిన ఓ కార్యక్రమంలో అయ్యప్పస్వామి జన్మ రహస్యంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ హిందూ దేవతలను కించపరిచే విధంగా మాట్లాడిన నరేష్‌ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిరంజన్, జోగు ప్రదీన్, ప్రవీణ్, సమ్మక్క, వరలక్ష్మీ, రమాదేవి, కవిత, సుజాత, రమణమ్మ, రాఘవమ్మ, సంపత్, రఘు, కిరణ్‌లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వార్డు అధ్యక్షున్ని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

*భూపాలపల్లిరూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణ 13వ వార్డు అధ్యక్షులుగా గండి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా క్యాంపు కార్యాలయంలో శనివారం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ మంగళంపల్లి తిరుపతి అధ్యక్షత వహించగా మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, నాయకులు తాటి అశోక్, 12వ వార్డు అధ్యక్షుడు మేనం రాజేందర్, నాయకులు పుట్ట రవీందర్, జనగాం శ్రీనివాస్, బేత రమేష్, గండి చిరంజీవి, జోరు ఈశ్వర్, మోకిడి అశోక్, పోలవేని మహేందర్, జోరు రాజ్‌కుమార్, కొమురవెల్లి రాజేష్, గండి సంతోష్, బండారి సమ్మయ్య, బండారి కొమురయ్య పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీటీసీ సాగర్

*చిట్యాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



మండలంలోని భావుసింగ్ పల్లి గ్రామానికి చెందిన తోటకూరి రమణయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డిలు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదర్చారు. వారివెంట గుర్రం చందు, తిరుపతి గౌడ్, కుమారస్వామి, బుర్ర తిరుపతి, క్యాతం రాజేందర్, మండల సత్యం, వెంకటేశ్వర్లు, మల్లయ్య తదితరులు ఉన్నారు.

# పీడీయాక్టు నమోదు చేయాలి

*కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*

అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై పీడీయాక్టు నమోదు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ డిమాండ్ చేశారు. హిందూ దేవతల చరిత్రపై అసభ్యంగా మాట్లాడిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, శ్రీనగర్‌కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# మహేష్ కుటుంబానికి బిజెపి చేయూత

*మహాముత్తారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

ఇటీవల పోలీస్ ఈవెంట్స్‌లో గుండెపోటుతో మరణించిన లింగమల్ల మహేష్ కుటుంబానికి బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కాగా శనివారం మహేష్ కుటుంబానికి శనివారం స్థానిక బిజెపి నాయకులు అందజేశారు. ఈసందర్భంగా మహేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈపరామర్శలో బిజెపి మండల అధ్యక్షులు పిలుమరి సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి పసుల శివ, కిసాన్ మోర్చా అధ్యక్షుడ తాటి పోషం తదితరులు ఉన్నారు.

# ఆలయ నిర్మాణానికి రూ.ఒక లక్ష 116ల విరాళం అందజేత

*కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి శనివారం కాటారం వార్డు మెంబర్‌ల సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మయ్య గౌడ్, అమ్మక్క దంపతులు రూ.ఒక లక్ష 116ల విరాళాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించింది. ఈకార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షులు కొట్టె శ్రీహరి, తోట జనార్దన్, తోట వెంకటస్వామి, కొట్టె జనార్దన్, తోట వెంకటస్వామి, అడువాల మొగిలి, మంత్రి ప్రభాకర్, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలికి ఎల్‌ఓసి అందజేత

*కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కందుల శివ గోవిందమ్మ రూ.1,50వేల ఎల్ఓసిని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆసుపత్రి సహాయకులు నాగరాజు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం అందజేశారు. కిడ్నీ సమస్యతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా సహాయం కోసం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు తెలుపడంతో వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసిని మంజూరు చేపించినట్లు తెలిపారు.



# ఏరియాలో 98 శాతం బొగ్గు ఉత్పత్తి

కొత్తగూడెం, డిసెంబర్ 31 - (ప్రభాతవార్త):
సింగరేణి కొత్తగూడెం ఏరియాకు డిసెంబర్ నెలలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిలో 98 శాతం ఉత్పత్తి చేసినట్లు ఏరియా జీఎం జక్కం రమేష్ తెలిపారు. శనివారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ నెలకు గాను మొత్తం 14.01 లక్షల టన్నులకు గాను 13.67 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 98 శాతం ఉత్పత్తి సాధించామని అన్నారు. అదే విధంగా 14.01 లక్షల టన్నులకు గాను 14.31 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 102 శాతం బొగ్గు రవాణా చేయడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో ఎస్వోటు జీఎం నారాయణరావు, జీకేవోసీ ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్, ఇంచార్జి కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్ ఎస్ఈ శ్రీకాంత్‌లు ఏరియా ఇంజనీర్ వెంకటేశ్వర్లు, బూర రవీందర్, సూర్యనారాయణ, డీజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, డీజీఎం రాజశేఖర్, యోహాన్, పాల్గొన్నారు.







## సీతారామాలయానికి వితరణ

పాల్వంచ, డిసెంబర్ 31 - (ప్రభాతవార్త):



గడ్డం ప్రేమయ్య అలివేలు జ్ఞాపకార్థం వారి కుమారుడు భజనమందిరం మాజీ ధర్మకర్త గువరయ్య శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయానికి వితరణ చేశారు. సుమారు రూ.40 వేలు విలువ చేసే క్యూలైన్ కోసం ఏర్పాట్లు చేయించారు. బారికెడ్‌లను టెంపుల్ ఈవో రజనీకుమారి, మాజీ ధర్మకర్త చలువాది ప్రకాష్‌లు ప్రారంభించారు. వేద పండితుల గోపాలకృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని



కొత్తగూడెం, డిసెంబర్ 31 - (ప్రభాతవార్త):
జిల్లా ప్రజలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఆశలకు ఊపిరిపోస్తూ, అభ్యుదయానికి ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలు కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవాలని కోరారు. యువకులు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా వేడుకలు జరుపుకొని పోలీస్ శాఖకు సహకరించాలన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు

చుంచుపల్లి, డిసెంబర్ 31 - (ప్రభాతవార్త):



నూతన సంవత్సరం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో సంబురాలు జరిగాయి. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బాదావత్ శాంతిలు పాల్గొని కేక్ కట్ చేశారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఈవోఆర్డీ సత్యనారాయణ, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

పాల్వంచ, డిసెంబర్ 31 - (ప్రభాతవార్త):



లక్షల మంది అయ్యప్ప స్వాములు, కోట్లాది మంది హిందువుల మనోభావాలు కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్, ఆయన అనుచరులను కఠినంగా శిక్షించాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పాల్వంచ పట్టణంలో అయ్యప్ప స్వాములు బైక్ ర్యాలీ చేసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇటీవల కొడంగల్‌లో జరిగిన సభలో నాస్తిక సమాజం అధ్యక్షుడు బైరి నరేష్ అయ్యప్ప స్వామితో పాటు, హిందూ దేవతలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసించారు. నరసింహామూర్తి, బండెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మల్లెల నాగేందర్, రాజలింగం, పాండురంగాచారీ, సంతోష్‌లు పాల్గొన్నారు.

## నరేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

చంద్రుగొండ, డిసెంబర్ 31 - (ప్రభాతవార్త):



గత రెండురోజుల క్రితం నాస్తిక సంఘం సమావేశంలో నాస్తిక సంఘం అధ్యక్షుడు బైరి నరేష్ హిందూ జనం మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేశారని, అలాంటి వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని వీహెచ్‌పీ నాయకులు కోరారు. శనివారం ఎస్సై విజయలక్ష్మీని కలిసి ఫిర్యాదు చేశారు. వీహెచ్‌పీ నాయకులు కుక్కడపు రామారావు, రాయల చంద్రరావు, ప్రఖండ సంఘటన కార్యదర్శి చిట్టెంశెట్టి లక్ష్మ, కుంచపు కన్నయ్య, భోగి కృష్ణ, రాయల వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## మెరుగైన 11వ వేతన ఒప్పందంకై బీఎంఎస్ కృషి

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 31 - (ప్రభాతవార్త):



మెరుగైన 11వ వేతన ఒప్పందంకై బీఎంఎస్ కృషి చేస్తుందని, డీపీఈ గైడ్‌లైన్స్ అడ్డుకాదని, యాజమాన్యం కావాలని ఉద్దేశపూర్వకంగా కార్మిక సంఘాల దృష్టి మరల్చడానికి చేస్తున్న ప్రయత్నం అని బీఎంఎస్ కార్యదర్శి మాదవ్ నాయక్ ఆరోపించారు. టీబీజీకేఎస్ గుర్తింపు హోదా పోయాక ఇప్పుడేమో బొగ్గు గనుల వేలంపాటను ప్రైవేటీకరణగా చిత్రీకరిస్త దొంగదీక్షలు చేస్తుందని అన్నారు. బీఎంఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. టీబీజీకేఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే తాడిచర్ల బొగ్గుగనులను ఎందుకు ప్రైవేటీకరణ చేయించారు, ఎందుకు అడ్డుకోలేదని ఆయన ప్రశ్నించారు. పవన్‌కుమార్, ప్రభాకర్‌రావు, సంగం చందర్, జీవీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీవీకే5లో నూతన సంవత్సర వేడుకలు

కొత్తగూడెం, డిసెంబర్ 31 - (ప్రభాతవార్త):
సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 గనిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. మేనేజర్ పాడలుగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పదవీ విరమణ పొందుతున్న నాగపురి మల్లయ్యను సన్మానించారు. పూలమాల వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూసన వీరభద్రం, చిలక రాజయ్య, పాషీర్, ఈశ్వరయ్య, సతీష్, సకినాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన పంచాయతీ అధికారులు

చుంచుపల్లి, డిసెంబర్ 31 - (ప్రభాతవార్త):
ముక్కోటి ఏకాదశి విధులకు వెళ్తున్న సందర్భంగా మండల పంచాయతీ అధికారులు శనివారం జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, డీపీవో రమాకాంత్, జెడ్పీ సీఈవో విద్యాలత, భద్రాచలం డీఎల్‌పీవో పవన్, రమణారావు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటిన కూర

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 31 - (ప్రభాతవార్త):
కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నవభారత్ స్కూల్‌లో శనివారం మొక్కలు నాటారు. పంపిణీ చేశారు. అనంతరం కూరా శ్రీధర్ మాట్లాడుతూ... గత 12 సంవత్సరాలుగా సుమారు 6.60 లక్షల మొక్కలు నాటి పంచడం జరిగిందని, ప్రతీ సంవత్సరం తమ పిల్లల పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ ఎవీ శ్రీనివాస్‌రెడ్డి, ప్రైమరీ స్కూల్ ఇంచార్జి మంజు, టీచర్లు పాల్గొన్నారు.



# మణుగూరు ఏరియాలో 123 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**-ఇదే స్ఫూర్తితో అందరూ పని చేయాలి**

**-మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్31:* సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 10.37 లక్షల టన్నులకు గాను 12.75 లక్షల టన్నులు సాధించామని, ఏరియాలో 123 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన శనివారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమిష్టి కృషితో సాధ్యమైనంత




వరకు రక్షణతో కూడిన ఉత్పత్తి పైనే ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. కొండాపురం భూగర్భగనిలో పనులు ప్రారంభం అయ్యాయని 9,768 టన్నుల బొగ్గు ఉత్పత్తి వచ్చిందన్నారు. మణుగూరు ఏరియాలో డిసెంబర్ మాసంలో 123 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని ఇందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో అందరూ పని చేయాలన్నారు. గడిచిన మాసంలో రైల్వే ద్వారా 772580 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా 474138 లక్షల టన్నులు, రోప్ వే ద్వారా 61643 వేల టన్నులు మొత్తం 1308361 లక్షల టన్నుల బొగ్గు రవాణ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఏజీఎంలు జి.నాగేశ్వర్‌రావు, డి.వెంకటేశ్వర్లు, పీవోలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, డీజీఎంలు కె.వెంకట్రావ్, ఎస్.రమేష్, నర్సి రెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ అనురాధ, ఎస్టేట్ అధికారి బాబుల్‌రాజ్, పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సెక్యూరిటీ అఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్‌లు పాల్గొన్నారు.

## జనవరి 5వ తేదీన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం

*కొత్తగూడెంక్రైం, ప్రభాతవార్త :*



ప్రతి నెల 1వ తేదీన ఉదయం 11.30 నుండి 12.30 వరకు జరిగే డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నూతన సంవత్సరం మరియు ముక్కోటి ఉత్సవాల కారణంగా జనవరి 5వ తేదీకి మ్పాదం జరిగిందని జిల్లా ఎస్పీ డా.వినీత్ జీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డయల్ యువర్ ఎస్పీ ద్వారా జనవరి 5వ తేదీన ఉదయం 11.30 నుండి 12.30 వరకు ప్రజలకు జిల్లా ఎస్పీ అందుబాటులో ఉండనున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ డా.వినీత్ .జీ ఐపీఎస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

## భద్రాద్రి జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరిగా జీ.భానుమతి నియామకం

*కొత్తగూడెంలీగల్, ప్రభాతవార్త :*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరిగా కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీగా విధులు నిర్వహిస్తున్న జీ.భానుమతిని నియమించారు. శనివారం తెలంగాణ రాష్ట్ర హై కోర్టు ఉత్తర్వుల మేరకు 23 జిల్లాలలో నూతన కోర్టులకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరిలను నియమించారు. అందులో భాగంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం కోర్టులో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీగా పనిచేస్తున్న జీ.భానుమతిని నియమించడం పట్ల కొత్తగూడెం న్యాయవాదుల సంఘం హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు లీగల్ సర్వీసెస్ సెక్రటరిని నియమించడం ద్వారా జిల్లాలోని ప్రజలకు సత్వర న్యాయం, న్యాయసేవలు అందించబడుతాయని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనుబ్రోలు రాంప్రసాదరావు, ఉపాధ్యక్షులు ప్రధాన క్యార్యదర్శి బాగా మాధవరావు, బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి మునిగడప వెంకటేశ్వర్లు, సభ్యులు మహ్మద్ సాధిక్‌పాషా, ఆర్టిమక్కడ్ కన్నెకంటి శ్రీధర్, గాదె సునంద, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఏపూరి బాబురావు జిల్లా ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్‌మెండ్ రాజమల్లు సీనియర్ జూనియర్ న్యాయవాదులు అభినందించారు.

# సింగరేణి ఉద్యోగుల సామాజిక సేవలు అభినందనీయం

**-మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31:* సింగరేణి ఉద్యోగుల సామాజిక సేవలు అభినందనీయమని మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీకేఓసీ బేస్ వర్క్ షాపు ఉద్యోగులు సామాజిక సేవ, సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 2007 డిసెంబర్ 31న ప్రారంభించిన సామాజిక సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని, సింగరేణి ఉద్యోగుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం అన్నారు. అనంతరం కమిటీ నిర్వహకులు మాట్లాడుతూ ఇప్పటి వరకు



సేవా కార్యక్రమంలో భాగంగా రూ.14 లక్షలు వితరణగా వృద్ధాశ్రమాలకు, అనాధ పిల్లలకు, సింగరేణి నిర్వాసిత, ప్రభావిత గ్రామాల గిరిజనులకు, నిరుపేద విద్యార్థుల విద్యాభ్యాసానికి అందజేసినట్లు తెలిపారు. అనంతరం అమ్మానాన్న వృద్ధాశ్రమానికి రూ.10వేలు విలువ గల సింగల్ కాట్ మంచాలు, వరుపులు, అనారోగ్యంతో బాధపడుతున్న తెలంగాణ ఉద్యమకారుడు ఎండి రహీంపాషాకు రూ.10 వేలు, ఎర్రం శశికుమార్‌కు రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, లక్ష్మీపతిగౌడ్, జి.నాగేశ్వరరావు, శ్రీనివాసచారి, నర్సి రెడ్డి, వీరభద్రుడు, వి.ప్రభాకర్‌రావు, డి.వెంకటేశ్వర్లు, డి.రాంబాబు, కె.వెంకట్రావ్, ఎస్.రమేష్, రాజశేఖర్, సతీష్‌కుమార్, రాజ్‌కుమార్, రాంనర్సయ్య, శివాజీ, కృష్ణ, వసంతరావు, అశోక్ పెద్ద ఎత్తున సెక్షన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పెద్దమిడిసిలేరు ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**-పీడీఎస్‌యూ**

*చర్ల, ప్రభాతవార్త :*




చర్ల మండలం పెద్దమిడిసిలేరు ఆశ్రమ పాఠశాలను పీడీఎస్‌యూ మండల నాయకులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ చర్ల మండల కార్యదర్శి మునిగేల శివప్రశాంత్ మాట్లాడుతూ .. గత రెండు రోజుల కింద హస్టల్‌ను తనిఖీ చేయడం జరిగిందని, హస్టల్లో సమస్యల కారణంగా విద్యార్థినిలు చాలా తీవ్రస్థాయిలో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థినిల పట్ల ఓ ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తిస్తూ దూషిస్తున్నాడని, ఎక్కడ పడితే అక్కడ చేతులు వేస్తున్నాడని, చదువు, క్రమశిక్షణ పేరుతో తనను వ్యతిరేకించే విద్యార్థినిలను తనకు నచ్చని విద్యార్థినిలను జుట్టు పట్టుకుని గోడకేసి గుద్దుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అంతేకాకుండా విద్యార్థినిలతో మరుగుదొడ్ల శుభ్రం చేపిస్తున్నారని, విద్యార్థినిలు చదువుకోవడం కోసం వచ్చారా ..లేక బూతులు తిట్టించుకోవడానికి, పనిచేయడానికి వచ్చారా అంటూ అధికారులను నిలదీసారు. వెంటనే ఉన్నతాధికారులు పర్యవేక్షించి అసభ్యకరంగా ప్రవర్తించే ఉపాధ్యాయుడికి బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు పునరావృత్తం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, లేనియెడల విద్యార్థినిలు పీడీఎస్‌కు రాసిన 15 లెటర్ల ఆధారంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాజు, వినోద్, ప్రశాంత్, సంపత్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కీంల పరిరక్షణకు జనవరి 6న ధర్నాలు

*చర్ల, ప్రభాతవార్త :* ప్రభుత్వ స్కీంల పరిరక్షణ కోసం జనవరి 6వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీఐటీయూ అనుబంధ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మైపా విజయశీల పిలుపునిచ్చారు. తేగడ, ఆర్.కొత్తగూడెం సెక్టార్ల అంగన్‌వాడీ యూనియన్ కార్యకర్తల సమావేశం కుదునూరులో చిలకమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో విజయశీల పాల్గొని మాట్లాడుతూ .. ఐఎల్‌వో సిఫార్సుల ప్రకారం స్కీం వర్కర్లందరిని కార్మికులుగా గుర్తించాలని, చట్టబద్దమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత



కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ స్కీములకు బడ్జెట్ కోత పెడుతుందని, ఫలితంగా ప్రభుత్వ స్కీంలు నిర్లక్ష్యం చేయబడుతున్నాయని విమర్శించారు. స్కీం వర్కర్ల అందరికి పీఎఫ్ ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జనవరి 6వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయాల ముందు అలాగే జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించాలని, ఈ ధర్నాల్లో స్కీం వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలపై సూపర్‌వైజర్ ఆదిలక్ష్మికు వినతిపత్రం అందజేశారు. సమావేశంలో యూనియన్ నాయకురాలు కమలమనోహరి, పుష్ప, కృష్ణవేణి, త్రివేణి, సావిత్రి, లక్ష్మీ, శోభారాణి, నర్సమ్మ, సుభద్ర, శమంతకమణి తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టీయూసీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :* ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్ హెడ్ సిద్ధార్థమహంతి చేతులమీదుగా ఐఎన్‌టీయూసీ ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ యూనిట్‌హెడ్ శ్యాంకిరణ్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారం వెంకటేశ్వరరెడ్డి, ప్రాజెక్ట్స్ వైస్ ప్రెసిడెంట్ బసవ గోష్, ప్రొడక్షన్ జీఎం సైలేందర్‌సింగ్, జనరల్ మేనేజర్ కే.రాంబాబు, డీజీఎం ఇంజనీరింగ్



టీఎస్ భాస్కర్, హెచ్‌ఆర్ ఛీఫ్ మేనేజర్ విష్ణుదత్, ఐఎన్‌టీయూసీ ప్రెసిడెంట్ గోనే రామారావు, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరి యారం పిచ్చిరెడ్డి, ఐఎన్‌టీయూసీ మిత్రపక్షాల యూనియన్ నాయకులు ఐఎన్‌టీయూసీ యూనియన్ కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# అరుణోదయ సుబ్బారావు సంతాప సభను జయప్రదం చేయండి

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*

ఖమ్మం నగరంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో అరేంపుల వెంకన్న అధ్యక్షతన అరుణోదయ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఇటీవల గుండెపోటుతో అకాల మృతి చెందిన సంఘం జిల్లా అద్యక్షులు కె సుబ్బారావుకు సమావేశం శ్రద్ధాంజలి ఘటించారు. జిల్లా కార్యదర్శి గడ్డం లక్ష్మణ్ పాల్గొని ప్రసంగిస్తూ ప్రజా కళాకారుడు, రచయిత, ప్రజా వాగ్గేయకారుడు, జముకుల కథకుడు అరుణోదయ సుబ్బారావు సంతాప సభ జనవరి 11న ఉదయం 10గంటలకు తెట్టెలపాడులో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరుపుతున్నామని ప్రజలు, కళాకారులు,రచయితలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.




4దశాబ్దాలుగా నిరంతరాయంగా ప్రజా సాంస్కృతికోద్యమంలో సాంస్కృతిక సైనికుడిగా పనిచేశాడన్నారు. అమరుడు సుబ్బారావు పాణిగ్రాహి స్పూర్తితో తన పేరుని సుబ్బారావుగా మార్చుకున్నాడన్నారు. సారా వ్యతిరేక తోడుబొమ్మల పోరాటం రైతు కూలీ పోరాటాలు విద్యార్థి యువజన మహిళ పోరాటాలలో రోజుల తరబడి కార్యక్రమాలు ఇచ్చాడన్నారు. అనేకసార్లు అరెస్ట్ అయ్యారని ఎన్నోసార్లు పోలీసు దెబ్బతిన్నాడని ఆయన అన్నారు. ఢిల్లీ రైతుల ఉద్యమానికి సంఘీభావంగా తీవ్ర కోవిడ్ కాలంలో సైతం ఢిల్లీ వెళ్ళి 2,3వారాలకు పైగా అక్కడ ప్రదర్శనలు ఇచ్చారన్నారు. కళాకారుడిగా ఎదిగిన సుబ్బారావు రచయితగా కూడ ఎదిగారని, చదివింది తక్కువైన ఎన్నో మంచి పాటలు రాశారని, సారా మీద, రైతాంగ సమస్యల మీద, మోడీ పాలన మీద, కేసీఆర్ విధానాల మీద, ఉద్యమ ఆశయాల మీద ఎన్నో పాటలు రాశారన్నారు. సుబ్బారావు స్మరిస్తూ ఆయన పోరాట పాటను తలుచుకోవటానికి జనవరి 11న నిర్వహించే సంతాప బహిరంగ సభను జయప్రదం చేయాలని గడ్డం లక్ష్మయ్య కోరారు. ఈ సమావేశంలో అరెంపుల వెంకన్న, యోగానందం, కేలోతు పాపారావు, కత్తుల మల్లయ్య, గుమ్మడి సంపత్, మహాంకాళి వెంకన్న, కె విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామిపై బైరి రమేష్ చేసిన వ్యాఖ్యలపై ఖండన

*ఖమ్మం కార్పొరేషన్,డిసెంబర్ 31 ప్రభాతవార్త: :*

కోస్గిలో అయ్యప్పస్వామిపై బైరి రమేష్ చేసిన వ్యాఖ్యల పట్ల ఖమ్మం, భద్రాద్రి దూప దీప నివేదన అర్చక సంఘం అధ్యక్షులు మునగలేటి రమేశ్ శర్మ,అర్చక సంఘం డిడిఎన్ఎస్ ఉమ్మడిఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మరింగంటి భార్గవచార్యులు,కోశాధికారి అన్నవజ్జల ప్రసాద్ శర్మ,ఉమేష్ బజా,అమంచి సురేష్ శర్మ, రాధాకృష్ణ శాస్త్రిలు శనివారం ఒక ప్రకటనలో ఖండించింది.బైరి రమేష్ మూర్ఖత్వంతో అయ్యప్పస్వామి జీవిత చరిత్రను వక్రీకరిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయటం సర్వ సభ్య సమాజంలోని హిదువులందరి మనోభావాలు



దెబ్బతినేలా ఉన్నాయని, ఇటువంటి వ్యాఖ్యలు సమాజానికి మంచిది కాదన్నారు. బైరి రమేష్ లాంటి వ్యక్తులు కులాలు, మతాల మధ్య విషభీజాలు నాటడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. అలాంటి వారిని ఉపేక్షించకూడదని తెలంగాణ ప్రభుత్వానికి హితవు పలికారు. బైరి రమేష్‌ను వెంటనే అరెస్టు చసి పీడీ యాక్టు వర్తింపచేసి, రాష్ట్ర బహిష్కరణ చేయాలని సంఘం డిమాండ్ చేసింది.

# వైఎస్ఆర్ టీపీ ప్రధాన కార్యదర్శిగా గంగరాజు యాదవ్ నియామకం

*ఖమ్మం విద్యావిబాగం,డిసెంబర్ 3, ప్రభాతవార్త :*



వైఎస్ఆర్ టీపీ ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శిగా రావుల గంగరాజు యాదవ్‌ను నియమించినందుకు వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ, వైఎస్ఆర్ టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా పరిశీలకులు పిట్ట రామిరెడ్డి, జిల్లా అధ్యక్షులు లక్కినేని సుదీర్‌బాబు, ఖమ్మం నియోజకవర్గ ఇన్‌చార్జ్ తటిపాల క్రిష్ణమోహన్‌లకు శనివరం హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..... నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని షర్మిలమ్మ సీఎం అయ్యేవరకు వార్డు, వార్డు ప్రజలకు రాజన్న సంక్షేమ పథకాలు తెలియజేస్తానని రాజన్న రాజ్యం నషర్మిలమ్మతోనే సాధ్యమని ఖమ్మం జిల్లా పై జెండా ఎగురవేస్తామని నాయకులందరికి నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# సర్వజ్ఞలో నూతన సంవత్సర వేడుకలు

*ఖమ్మం విద్యావిబాగం, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*

నగరంలోని వీడీయోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలలో శనివారం నూతన సంవత్సర స్వాగత వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల నిర్దేశకులు ఆర్వీఆర్ నాగేంద్రకుమార్, నీలిమలు ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.... గడిచిన సంవత్సరం అనేక కొత్త పాఠాలను నేర్పుతుందని, నూతన సంవత్సరంలో విజయ శిఖరాలను చేరుకోవాలంటే మంచి ఆలోచనలు, ఆహారపు అలవాట్లు క్రమశిక్షణ, సమయపాలన, అధ్యయనం వంటివి అలవరుచుకోవాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# యువజన కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్ట్ చేయడం సిగ్గుమాలని చర్య

## జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*

తెలంగణ రాష్ట్ర స్థాయి పోలీసు నియమాకాల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్‌తో తెలంగాన యూత్ కాంగ్రెస్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్‌తో తెలంగాణ యూత్ కాంగ్రెష్ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన ఛలో ప్రగతి భవన్ కార్యక్రమాన్ని నిలువరించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని జిల్లా యువజన కాంగ్రెస్ అద్యక్షుడు యడ్లపల్లి సంతోష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 8సంవత్సరాల తర్వాత అడపాదడపా నోటిఫికేషన్ విడుదల చేయడం వల్ల 15లక్షల మంది నిరుద్యోగులు కేవలం 16000 పోలీస్



పోస్టులకు అప్లికేషన్ చేసుకున్నారు. వీరిని తొలగించేందుకు ఆంధ్ర అధికార ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా లేని విధంగా నిబంధనలు పెట్టి నిరుద్యోగ యువతతో చెలగాటం ఆడుతున్నారు. ఈ కేసీఆర్ అని అన్నారు. సమస్యకు పరిష్కారం చూపేందుకు సిద్దంగా లేని ఈ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి ఉద్యమాన్ని అణిచివేసే ప్రయత్నాలు చేయడం సిగ్గు మాలిన చర్యగా అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన పోలీసు నియమాకాల్లో అవలంబిస్తున్న నూతన విధానాల వలన అనేక మంది అర్హులైన వారికి నష్టం జరగడంతో పాటు కొంత మంది ప్రాణాలు కోల్పోయాఆరని అందుకే నియమాకాల్లో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరితే పోలీసలు ముందస్తు అరెస్టులకు పాల్పడడం సరైన పద్దతి కాదన్నారు. ప్రగతి భవన్ ముట్టడిలో పోలీస్ ఇష్టానుసారం కేసీఆర్‌కు బానిస లాగా యువజన కాంగ్రెస్ నాయకులపై దాడిచేయడం చాలా దారుణమన్నారు. శనివారం ప్రగతి భవన్ ముట్టడిలో పాల్గొన్న మధిర ప్రధాన కార్యదర్శి రాజీవ్‌గాంధీ కాళ్ళు ప్యాచర్ అయ్యిందని అతనిని చంపాపేటలోని అంకిత హాస్పిటల్‌లో చేర్పించారు. ప్రగతి భవన్ ముట్టడిలో పాల్గొన్న జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్నుఇ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందరబనంగా తక్షణమే యువజన కాంగ్రెష్ చేస్తున్న డిమాండ్‌లను పరిగణనలోకి తీసుకుని పోలీస్ కానిస్టేబుల్ ఎస్సై నియామకాల్లో మార్పులు చేయాలని యడ్లపల్లి సంతోష్ డిమాండ్ చేశారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*



ఖమ్మం నగరంలో 25వ డివిజన్‌లో నివాసం ఉంటున్న నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన యలమద్ది నాగమణి(40)లు యాక్సిడెంట్‌లో 2కాళ్ళు, ఒక చెయ్యి ఫ్యాచర్ అయ్యింది. ఈ సందర్బంగా వారి కుటుంబానికి ఖమ్మం నియోజకవర్గ కమిటీ, ఉద్యోగ, రిటైర్డ్ ఉద్యోగ విభాగాల వారి సహకారంతో రూ. 10వేలు హాస్పిటల్ బిల్లు నిమిత్తం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి, ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్‌బాబు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు పెండెం జనార్దన్, యువజన విభగం అధ్యక్షుడు బండారు శ్రీను, రిటైర్డ్ విభోగం ప్రధాన కార్యదర్శి పిల్లమర్రి కొండల్‌రావు, చందా వీరభద్రం, గడ్డం సునీత, మసనం శివ, పొట్టబత్తిని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*



జిల్లా ప్రజలందరికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నూతన సంవత్సరంలో మీ కలలు సాకారం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో పదికాలల పటు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

# కార్పొరేషన్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*

ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను కమిషనర్ ఆదర్వ్ సురభి ఐఏఎస్ ఆధ్వర్యంలో మేయర్ ఛాంబర్‌లో సిబ్బందితో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఖమ్మం నగర పాలక సంస్థ 2023క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ... ఖమ్మం నగరాన్ని ఇంత అభివృద్ది చేసిన అభివృద్ధి ప్రదాత మన రాష్ట్ర రవానా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్‌కుమార్‌కి సంవత్సర కాలంలో చేసుకున్నటువంటి అభివృద్దిని గుర్తు చేస్తూ ఖమ్మం నగర పాలక సంస్థకు అవార్డు పొందడానికి కారకులైన సిబ్బందికి, కార్మికులకు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ 2023వ సంవత్సరంలో అందరం సమిష్ట కృషితో ఖమ్మం నగరానికి మంచి పేరు తీసుకురావాలని, ఖమ్మం నగరాన్ని స్వచ్చ ఖమ్మంగా తీర్చిదిద్దాలని కోరారు. ఖమ్మం నగర ప్రజలందరికి మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఉప మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్, సహాయ కమిషనర్ మల్లీశ్వరి, మేనేజర్ విజయానంద్, కార్పొరేటర్లు జ్యోతిరెడ్డి, హుస్సేన్, శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### -ఎంపీపీ గుమ్మడి గాంధీ

### -జడ్పీటీసీ దాట్ల శుభద్రదేవీ, వాసుబాబు

*పినపాక, ప్రభాతవార్త :*



2023 నూతన సంవత్సరం సందర్భంగా మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, పార్టీ కార్యకర్తలకు ఎంపీపీ గుమ్మడి గాంధీ, జడ్పీటీసీ దాట్ల సుభద్రాదేవీ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని గత సంవత్సర స్మృతులను గుర్తించుకుని ప్రతి ఒక్కరూ తమ కుటుంబసభ్యులతో 2023 నూతన సంవత్సరం సుఖసం తోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా గడుపుకోవాలని కోరారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### -ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31:*



విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని, పట్టుదలతో చదువుకోని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం స్థానిక ఎక్సలెంట్ హైస్కూల్ నందు నూతన సంవత్సర స్వాగత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నూతన సంవత్సరంలో విద్యార్థులు చక్కటి ఆలోచనలతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల అంచనాలకు అనుగుణంగా చదువుకోవాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎక్సలెంట్ విద్యాసంస్థలు ఎందరినో ఉన్నత స్థాయిలో నిలిపిందని అభినందించారు. తొలుత ఎక్సలెంట్ విద్యాసంస్థలు స్థాపించి 25 ఏళ్ల పూర్తయిన సందర్భంగా 25 కేజీల కేక్ కట్ చేసి అందజేశారు. విద్యాసంస్థ కరస్పాండెంట్ ఖాదర్, ఛైర్మన్ యూసప్, డైరెక్టర్ యాకూబ్‌పాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

*కరకగూడెం,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చిరుమళ్ల ఆశ్రమ ఉన్నత పాఠశాలో శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పొలెబోయిన గంగరాజు ఆద్వర్యంలో టీపీటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు, మండల కార్యదర్శి పూనెం రామారావు, మండల కమిటీ సభ్యులు కే కోటయ్య, ప్రధానోపాద్యాయులు జగన్‌తో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పూల మాలలు, బొకెలు తీసుకురావద్దు

### -ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31:*

నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు ఒకటో తేదీన తనను కలిసేందుకు వచ్చే వారు పూల మాలలు, బొకెలు తీసుకురావద్దని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాజంలో ఎంతో మంది విద్యార్థులు ప్రతిభ ఉండి చదువుకునేందుకు పుస్తకాలు, పెన్నులు, ఇతర విద్యా సామాగ్రి లేకపోవడంతో చాలా ఇబ్బందులు



పడుతున్నారని, పూల మాలలు, బొకెలకు ఖర్చు చేసే డబ్బులు అలాంటి వారి కోసం వినియోగిద్దామని ఆయన సూచించారు. అలాగే రోజు రోజుకు పర్యావరణ కాలుష్యం పెరిపోతుందని, ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటితే బాగుంటుందన్నారు. తనను కలిసేందుకు వచ్చే వారు ఇక మీదట ఒక మొక్క అందజేస్తే సంతోషిస్తానని ఆయన తెలిపారు.

## రేగా ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణ పరిశుభ్రతకు రూ.2లక్షలు విరాళం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31:*



మణుగూరు పట్టణం పరిశుభ్రతకు 22 రోజుల పాటు ప్రతి రోజు 20 మంది పారిశుద్ధ్య కార్మికులకు పని చేసినందుకు రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.2లక్షల నగదు చెక్కు విరాళంగా ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేతుల మీదుగా శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని సైడ్ డ్రైన్లు, మురికి కాలువలు, క్లీనింగ్ కోసం ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ముంద డుగు వేసి రూ.2లక్షలు వెచ్చించి పట్టణ పరిశుభ్రత కోసం ప్రత్యేక కృషి చేసినందుకు మణుగూరు పట్టణ ప్రజలు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బాలవెలుగులో మాంటిస్సోరి న్యూఇయర్ వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31:*

మండలంలోని సంతోష్‌నగర్‌లో గల బాలవెలుగు పాఠశాలలో శనివారం మాంటిస్సోరి శ్రీసత్యభాస్కర పాఠశాల ఆధ్వర్యంలో శనివారం న్యూఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 10 తరగతి విద్యార్థుల సహకారంతో నిత్యవసర సరుకులు, పండ్లు, కూరగాయలు, బియ్యం అందజేశారు. తొలుత కేక్ కట్ చేసి విద్యార్థులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఐసక్ థామస్, బాలవెలుగు నిర్వహకులు జన్మోహన్‌రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## క్యాలెండర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31:*




మణుగూరు పీవీ కాలనీ కెఎల్ మహేంద్ర భవన్‌లో ఏఐటీయూసీ నూతన సంవత్సరం క్యాలెండర్ శనివారం ఆవిష్కరించారు. ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, రాంనర్సయ్య, శివయ్య, నాగరాజు, గంగాదర్‌రావు, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాతృమూర్తికి ఘననివాళి

*చర్ల, ప్రభాతవార్త :*



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాతృమూర్తి హీరాబెన్‌కు బిజేపీ చర్ల మండల అధ్యక్షుడు నక్కా కన్నారావు ఆద్వర్యంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పగడాల శ్రీధర్ ఇంటి ఆవరణలో శనివారం ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజేపీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి పాల్గొని మాట్లాడుతూ .. 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న హీరాబెన్‌కు మనశ్శాంతి కలగాలని కోరుతూ మోడీకు తన తల్లి అంటే ఎంతో ప్రేమాభిమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపురి సురేష్, ఉపాధ్యక్షులు ముత్తారం రత్తయ్య, ప్రధాన కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు శ్రీధర రామచంద్రారావు, రాచకొండ అనిల్‌కుమార్, కార్యదర్శి కొండేటి చంద్రశేఖర్, వెంబడి హరినాథ్, ఆలెం సమ్మయ్య, సోమరాజు శేషగిరి, పుప్పాల రంజిత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాంబాబును తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

*కరకగూడెం,ప్రభాతవార్త:*

సమత్ భట్టుపల్లి గ్రామ పంచాయతీలో గుమస్తాగా విధులు నిర్వహిస్తున్న పోలెబోయిన రాంబాబును విధుల నుంచి అకారణంగా తొలగించారని. ఆయనను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ డిమాండ్ చేశారు. శనివారం గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం కరకగూడెం మండల కమిటీ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. కార్మిక చట్టాల ప్రకారం ఏ వ్యక్తిని అకారణంగా తొలగించే విధానం కార్మిక చట్టాలలో లేదని గత ఆరు సంవత్సరాలుగా పనిచేస్తున్న రాంబాబును ఏకపక్ష తీర్మానంతో ఎలా తొలగిస్తారని ఆయన డిమాండ్ చేశారు. అనారోగ్య కారణాలతో మంచానికి పరిమితమైన



వ్యక్తిని ఆరోగ్య పరమైన యోగ క్షేమాలు పట్టించుకోకుండా వేదింపులకు గురి చేశారని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, తీసుకోని పక్షంలో గ్రామపంచాయతీ కార్మికులందరిని కలుపుకొని జిల్లావ్యాపిత ఉద్యమంగా చేస్తామన్నారు. మండలంలోని పంచాయతీ వర్కలకు శానిటేషన్లో భాగంగా దుస్తులు, బూట్లు, బెల్లం, కొబ్బరి నూనె. సబ్బులులాంటివి ఇవ్వాల్సి ఉన్నా ఏపంచాయితీలో ఇవ్వడం లేదని అందువల్లనే అనేక మంది కార్మికులు అనారోగ్యానికి గురౌతున్నారని ఆయన అన్నారు. 15 రోజుల్లోగా రాంబాబును విధుల్లోకి తీసుకోవాలని వారు హెచ్చరించారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా పంచాయితీ కార్మికులు విధులను బహిష్కరించి దీక్షలకు పూనుకుంటామని హెచ్చరించారు, అనంతరం మండల పరిషథత్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద శ్రీనివాసరావు, కొమరం కాంతారావు, ఇల్లందుల పిచ్చయ్య, సాంబశివరావు, దనంజయ సంజీవరావు తధితరలు పాల్గొన్నారు.




# జోష్‌గా 'మార్గదర్శిని'లో న్యూఇయర్ వేడుకలు

**-పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు -లక్కీడీప్‌తో అదృష్టాన్ని పరీక్షించుకున్న విద్యార్థులు**

### -ఆటాపాలతో కొత్తసంవత్సరానికి ఘనస్వాగతం

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్తసంవత్సరానికి స్వాగతం తెలుపుతూ మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో





జోష్‌ఫుల్‌గా న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరక్టర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణ హాజరయ్యారు. ముందుగా కొత్తసంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థులతో కలసి కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూనే కొత్త సంవత్సరంలో సాధించాల్సిన విజయాలపై విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. గడిచిన మూడేళ్ల కరోనాతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఇప్పుడిప్పుడే ఆ పరిస్థితుల నుంచి బయటపడుతున్న నేపథ్యంలో విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు, యువత చెడువ్యవసనాలకు దూరంగా ఉండాలన్నారు. నూతన సంవత్సరంలో విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యం వైపు అడుగులు వేయాలని అన్నారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థుల ఫైనల్ పరీక్షల తేదీలు సైతం ఖరారైనందున విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో రాణించాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చడంతో పాటు బంగారు భవిష్యత్తుకు పదవ తరగతి పునాదిలాంటిదన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు లక్కీడీప్‌ను ఏర్పాటు చేశారు. ఈ లక్కీడీప్‌లో పదవ తరగతి విద్యార్థిని హేమలత లక్కీగర్ల్‌గా నిలిచి రిఫ్రీజిరేటర్‌ను గెలుచుకుంది. అదే విధంగా పాతసంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. కొత్తసంవత్సరానికి స్వాగతం పలుకుతూ జోష్‌ఫుల్ పాటలకు విద్యార్థినీ విద్యార్థులు వేసిన



నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఒభళ్లోజు వెంకన్న, కుంచాల శ్రీనివాస్‌రావు, ఆవుల భాస్కర్‌రావు, కంది గోపి, భగవాన్‌దాస్, సతీశ్, కోటేశ్వర్‌రావు, నాగరాజు, అజిత్, రాము, రమేశ్, అరుణ, ఓ. విజయశ్రీ, రాజకళ, చిరంజీవి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### -ఎమ్మెల్యే స్వగృహంలో అయ్యప్ప పూజ
### -అయ్యప్పలకు అన్నదానం

*టేకులపల్లి, ప్రభాతవార్త:*

నియోజకవర్గ, మండల ప్రజలు నూతన ఉత్సాహంతో సరికొత్త ఆలోచనతో వినూత్ననంగా ప్రతీ కుటుంబం మరింత ఆర్థికంగా ప్రగతిని సాధించాలని, సుఖసంతోషాలతో ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఇల్లందు శాసనసభ్యులురాలు బాణోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్ నియోజకవర్గ, మండల ప్రజలకు నూతన సంవత్సర భుభాకాంక్షలు తెలిపారు. గతేడాది మధుర స్మృతులను గుర్తు



చేసుకుంటూ పిల్లలు నుంచి పెద్దల వరకు అన్ని వర్గాల వారు నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముందుగా ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్ టేకులపల్లి మండల కేంద్రంలోని వారి స్వగృహమైన దాసుతండాలో శనివారం అయ్యప్ప స్వామి దీక్ష పరులు భారి సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాముల పూజలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం స్వాములకు తీర్థ ప్రసాదాలు, భిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమంలో సర్పంచులు మాలోత్ సురేందర్‌నాయక్, టేకులపల్లి మండల బిఆర్ఎస్ మండల అద్యక్షులు బొమ్మెర వరప్రసాద్, బానోత్ రామనాయక్, బానోత్ కిషన్‌నాయక్, భూక్య పాపానాయక్, బర్మావత్ శివకృష్ణ, కాలేప్రసాద్, బానోత్ రవికుమార్, జర్పుల లచ్చు, ఆంతోటి రాకేష్, కాలే అభినయ్, రంగా , గురుస్వాములు , అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా న్యూఇయర్ వేడుకలు

*టేకులపల్లి, ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా న్యూఇయర్ వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. కొత్తసంవత్సరంలో అంతా శుభం జరగాలని, పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రజలు దేవుడిని కోరుకున్నారు. నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు మహిళలు రంగులతో వాకిళ్లలో రంగురంగుల ముగ్గులు వేస్తూ సందడి చేశారు. చలితీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికి చలిని లెక్కచేయకుండా మండల ప్రజలు పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. శనివారం రాత్రి 12 గంటలకు 'హ్యాపీ న్యూఇయర్ అంటూ బంధువులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని వేడుకలను నిర్వహించారు. యువకులు కేరింతలు కొడుతూ స్నేహితులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫుల్‌జోష్‌గా ఎంజాయ్ చేశారు. ఎటువంటి ఆవాంఛనియ సంఘటనలు జరగకుండా పోలీసులు పహర నిర్వహించారు.

## అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్ధార్

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

కోట్లాది మంది భక్తులు ఎంతో నియమ నిష్టలతో పూజించే అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన భైరి నరేశ్‌పై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఇల్లెందులో అయ్యప్పమాల ధారులు నిరసన ర్యాలీని నిర్వహించారు. కోటేశ్వర్‌రావు(కోటి), భిక్షపతి, రవితేజ, నగేశ్, రాందాస్, రాజు, శ్రీనివాస్, జవహార్ గురుస్వాములు మాట్లాడుతూ కోట్లాది మంది భక్తులుగల అయ్యప్పస్వామిపై ఇష్టానుసారంగా కించపరిచే మాటలు మాట్లాడిన భైరి నరేశ్‌పై వెంటనే కేసు నమోదు చేసి శిక్షపడేలా చూడాలన్నారు. అయ్యప్పస్వామిపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోకవడమే కాకుండా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



నోరుందికదా అని పిచ్చికూతలు కూస్తూ హిందువులను, హిందూ దేవళ్లను చులకన చేసి మాట్లాడితే మాటలతో కాకుండా చేతులతో భారతీయులు బుద్ధి చెప్పడమే కాకుండా తగిన శాస్తిని అనుభవిస్తారన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

*టేకులపల్లి, ప్రభాతవార్త:*



న్యూ ఇయార్ వేడుకలు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని టేకులపల్లి ఎస్సై భూక్య శ్రీనివాస్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఇల్లందు డిఎస్పీ రమణమూర్తి సూచన మేరకు శాంతి భద్రతల పర్యవేక్షణ కోసం మండల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. మద్యం సేవించి వాహానాలు నడుపరాదని, రోడ్లమీద డిజే సౌండ్ సిస్టంలు పెట్టినచోన చర్యలు తీసుకుంటామని, ప్రశాంత వాతవరణంలో న్యూఇయర్ వేడుకలు జరుపుకోవాలని, ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని, రోడ్లపై కేక్ కట్టింగ్, ఓపెన్ డ్రింకింగ్ చేయరాదని, ర్యాష్ డ్రైవింగ్, మైనర్‌లు వాహానాలు నడుపరాదని, నిబంధనలకు విరుద్దంగా ఉన్న బైక్ సైలెన్సర్‌లు మార్చుకోవాలని సూచించారు. నిబంధలను అతిక్రమించిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## హరిహర క్షేత్రంలో దిగ్విజయంగా అన్నదానం ముగింపు



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు పట్టణంలోని శ్రీ హరిహర క్షేత్రంలో అయ్యప్పమాలధారులకు 42రెండు రోజులపాటు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ కొప్పురావూరి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం దిగ్విజయంగా ముగియడంతో అయ్యప్పమాల ధారులు గురుస్వాములు ఆయననను గజమాలతో ఘనంగా సన్మానించారు. భాస్కర్‌రావు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా హరిహర క్షేత్రంలో అయప్పమాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నట్లు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఇల్లెందు చుట్టుపక్కల ప్రాంతాల వారే కాకుండా ఇతర జిల్లాల, దేశాల నుంచి సైతం సహాయ సహకారాలు అందిస్తున్నారని అందుకు అయ్యప్పస్వామి వారి అనుగ్రహమే అన్నారు. అయ్యప్పస్వామి వారి ఆశీస్సులతో భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో అయప్పమాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తానని సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామిప్రవీణ్, నగేశ్, పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి పనులు పరిశీలన

*టేకులపల్లి, ప్రభాతవార్త:*



ప్రభుత్వం పెద్ద ఎత్తున్న నిధులు వెచ్చిస్తూ ప్రతిస్టాత్మకంగా అమలు చేస్తున్న మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపడుతున్న టేకులపల్లి ప్రాథమిక పాఠశాలను టీఎస్ ఈ డబ్ల్యుఐడిసి చైర్మన్ ఆర్. శ్రీధర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మలు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలను తనిఖీలు నిర్వహించి పలు సూచనలు చేశారు. నాణ్యతతో పనులు జరిగేలా చూడలని , పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి నాగేశ్వరావు, సైదులు, సతీష్, మండల విద్యాశాఖ అధికారి రాంసింగ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి

*టేకులపల్లి, ప్రభాతవార్త:*

రైతులు పంట పోలాల్లో విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు



అమర్చుకోవడం వలన మోటర్లు చెడిపోకుండా ఉంటాయని దీంతో విద్యుత్ ఆదా అవుతుందని టేకులపల్లి మండలంలోని బోమ్మనపల్లి సెక్షన్ విద్యుత్ శాఖ ఏఈ పిండిపోలు బుజ్జి కన్నయ్య శనివారం అనానరు. రైతులు వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోకుంటే ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా సరఫరా నిపివేస్తామని అన్నారు. అధిక లోడుకు విద్యుత్ వృదాకు కారణమయ్యే ఆటోమేటిక్ స్టార్టర్లను రైతులు తొలగించాలన్నారు. ఆనాధికారంగా మోటర్లు ఏర్పాటు చేసుకోవడం చట్టరిత్యా నేరమని, సర్వీసులను రెగ్యులరైజ్ చెసుకోవాలని రైతులకు సూచించారు. ఆదే విధంగా విద్యుత్ వ్యవసాయ బకాయిలు, ఇంటి బకాయిలు ఉంటే వెంటనే చెల్లించాలని లేని యెడల విద్యుత్ సరఫరా నిలిపేయబడుతుందన్నారు. బొమ్మనపల్లి సెక్షన్‌లో ప్రతి రోజు విద్యుత్ బిల్లులను ,వ్యవసాయ బిల్లులను కట్టించుకోవడం జరుగుతుందని విద్యుత్ వినియోగ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని కోరారు.

# కేంద్రాల ద్వారా పౌష్టికాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలి





*దమ్మపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త:*
అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, పిల్లలకు పౌష్టికాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలని ఐసిడిఎస్ సిడిపిఓ జ్యోతి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పట్వారిగూడెం సెక్టార్‌లోని సుధాపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం కేంద్రం పరిధిలోని అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని అన్నారు. అదే విధంగా పిల్లలకు విద్యాభ్యాసం, ఆటల పోటీలు నిత్యం నిర్వహించాలని అన్నారు.

రోజువారి రికార్డులను నమోదు చేయాలని అన్నారు. అనంతరం 2023 నూతన సంవత్సరం పురస్కరించుకొని సమావేశంలో కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో నూతన ఏడాది సందడి

*దమ్మపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త*
మండల కేంద్రం దమ్మపేటలో శనివారం నూతన ఏడాది సందడి నెలకొంది. 2023 నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు గాను గాను దమ్మపేటలోని ప్రధాన సెంటర్‌లో మిఠాయిలు, రంగవల్లుల కోసం వివిధ రకాల రంగుల దుకాణాలను ఏర్పాటు చేశారు. దీంతో విద్యుత్ దీపాలతో సెంటర్‌లో సందడి నెలకొంది. అంతే కాకుండా మహిళలు గృహ సముదాయాల వద్ద నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ రంగవల్లులను సిద్ధం చేసూ్త బిజీగా కనిపించారు.

## నామా ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:*
నామా ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిదిలోని శుద్దగోతుల గూడెంలోని కొండరెడ్లకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. 2023 నూతన సంవత్సరం పురస్కరించుకొని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సూచనల మేరకు కొండరెడ్లకు నూతన సంవత్సర కానుకగా దుప్పట్లు పంపిణీ చేసినట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో మందపాటి మోహన్‌రెడ్డి, బిర్రం వెంకటేశ్వరరావు, రామ్‌శెట్టి, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 4న సిహెచ్‌సిలో ఉచిత వైద్య శిబిరం




*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:*
భద్రాచలం ఐటిడిఎ సహకారంతో జనవరి 4వ తేదీన అశ్వారావుపేట కమ్యునిటి హెల్త్ సెంటర్(సిహెచ్‌సి)లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. మారుమూల ప్రాంతాలలో ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య శిబిరాలు నిర్వహించేలా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా టివివిపి వైద్యుల ఆధ్వర్యంలో 4వ తేదీ ఉదయం 9గంటల నుండి వైద్య శిబిరం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరంలో జనరల్ సర్జరీ, అపెండెక్స్, హెర్నియా, హైడ్రోసిల్, ఫిస్టులా, ఫిషర్స్, పైల్స్ మొదలైన సర్జరీ సమస్యలకు, పిడియాట్రిషన్ చిన్న పిల్లల వైద్య నిపుణులు, ఆర్థోపెడిక్ ఎముకుల కీళ్ళ నొప్పులకు, గైనకాలజీ స్త్రీల సమస్యలు, గర్భిణీలకు స్కానింగ్ కూడా తీయబడుతుందని అన్నారు. జనరల్ మెడిసిన్, జ్వరం, దగ్గు, ఆయాసం, థైరాయిడ్, ఇఎన్‌టి, డెర్మటాలజీ, ఆప్తమాలజీ, డెంటల్ నిపుణుల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ఆధ్వర్యంలో జాస్తిపల్లిలో నిరసన

### భక్తుల మనోభావాలను దెబ్బతీస్తే సహించం



*కామేపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:*
అయ్యప్ప భక్తుల మనోభావాలను దెబ్బతీస్తే సహించమని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకట్‌నారాయణ హెచ్చరించారు. అయ్యప్ప స్వామిపై బైరు నరేష్ చేసిన అనుచిత వ్యాఖ్యాలకు నిరసనగా బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో శనివారం ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....అంబేద్కర్‌ని అడ్డుపెట్టుకొని బైరి నరేష్ లాంటి నీచులు హిందూ మతంపై పథకం ప్రకారం దాడి చేస్తున్నారని, అంబేద్కర్ రాజ్యాంగంలోని ఏ మతాన్ని తిట్టమని ఏ దేవుణ్ణి తిట్టమని చెప్పలేదు అన్నారు. నరేష్ పదేపదే అంబేద్కర్ పేరు వాడటాన్ని ఖండిస్తున్నాం అన్నారు. ఎంతో నిష్టగా 40రోజుల పటు దీక్ష చేస్తూ అయ్యప్పను కొలిచే కొట్లాదిమంది అయ్యప్ప భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ అతను మాట్లాడిన మాటలు చాలా దుర్మార్గం అన్నారు. ప్రభుత్వం కూడా అతని విషయంలో చూసి చూడనట్లు ఉండటం చాలా దారుణం అన్నారు. గతంలో రాజ్‌సింగ్‌పై పీడియాక్ట్ కేసు నమోదు చేసి దాదాపు 2నెలల పైన జైల్‌లో పెట్టి అనేక రకాలుగా హింసించారని కానీ బైరి నరేష్ లాంటి మూర్ఖులను వదిలేయడ హేయమని విమర్శించారు. వెంటనే బైరి నరేష్‌పై పీడీ యాక్ట్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో బీజేపీ నాయకులు రాయల రమణయ్య, రాజబోయిన గోపి, నరేందర్, నవీన్, సాయి, దేవల్ల నర్సయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిహాల్‌ను ఆశీర్వదించిన గోపాల్‌రెడ్డి



*కామేపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం పొన్నెకల్లు కు చెందిన గుగులోతు వీరన్న, ఝాన్సీల మనవడు నిహాల్ మొదటి పుట్టినరోజు వేడుకలలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి శనివారం పాల్గొని నిహాల్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి, ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, పులి సైదులు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, కామేపల్లి మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, మాలోత్ శంకర్, ఇ రీ ముక్తి సాంబశివరావు, లింగాల అధ్యక్షులు చెరుకుమల్ల బుచ్చయ్య, బాలు నాయక్, నల్లమోతు వెంకటనర్సయ్య, మండల మాలోత్ బావుసింగ్, దొడ్ల వేణు, ఆలోత్ శివ, బత్తులు ఉపేందర్, మాలోత్ ప్రేమ్‌కుమార్, ఆలోత్ మోహన్, పండగ కోటేశ్వరరావు, నరేష్, చిన్నబాబు వల్లభనేని అశోక్, మల్లెల వసంతరావు, కుర్ర రమేష్, శిలాసాగర్‌కు నాగేశ్వరరావు, దండుగుల నాగయ్య, కుర్ర శ్రీకాంత్, బొరిగొర్ల రమేష్, వడియాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## రసాబాసాగా గ్రామసభ



*అన్నపురెడ్డిపల్లి, డిశంబరు 31, ప్రభాతవార్త*
మండల కేంద్రంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ళకు ఎంపిక చేసిన లబ్దిదారులకు ఇళ్ళను కేటాయించేందుకు శనివారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభ రసాబాసాగా మారింది. సర్పంచ్ బోడా పద్మ ఆద్వర్యంలో తహశీల్దార్ భద్రకాళి లబ్దిదారులను ప్రకటించగానే అనర్హులను ఎంపికచేశారని, లబ్దిదారుల ఎంపిక కోసం చేసిన సర్వే పూర్తి స్థాయిలో చేయలేదని, మరోకసారి సర్వే చేసిఅసలైన అర్హులను ప్రటించాలంటూ కొంతమంది గ్రామస్తులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబందనల మేరకులబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేశామని, గ్రామస్తుల అభిప్రాయం మేరకు మరొకసారి రీ సర్వే చేసిలబ్దిదారుల ఎంపిక జాబితాను ప్రకటిస్తామని తహశీల్దార్ తెలిపారు. ఈ గ్రామ సభలో యంపిపి సున్నం లలిత, ఉపసర్పంచ్ పర్సా వెంకటేశ్వరరావు, రెవెన్యూ అధికారి మధు, పంచాయతీ కార్యదర్శి ఖాదర్, పాల్గొన్నారు.

## ఎస్‌టిఓకు ఎటిఎ ఆధ్వర్యంలో వినతి



*అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:*
ముంపు మండలాలలో పనిచేసిన ఉపాధ్యాయులకు జీతాలు జమ చేయు అంశంపై ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఎస్‌టిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర విభజన సమయంలో ముంపు మండలాల్లో పనిచేసిన ఉపాధ్యాయులకు రెండు రాష్ట్రాల నుండి జీతాలు జమ చేయడం జరిగిందని అయితే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ముంపు మండలంలో పనిచేసిన ఉద్యోగుల జీతాలను హోల్డ్‌లో పెట్టారని అందువలన ఉపాధ్యాయులు తీవ్ర మనవేదనకు గురౌతున్నారని అన్నారు. కావున ఉద్యోగుల పక్షాన ఆలోచించి విడతల వారీగా వసూలు చేయాలని కోరారు.

## కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి:జెడ్పీటిసి




*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:*
విద్యార్థినిలు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పెదవాగు ప్రాజెక్టులోని గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ మహిళ కళాశాల విద్యార్థినిలకు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన బ్లాంకెట్స్‌ను పంపిణీ చేయడం జరిగింది. గిరిజన సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయురాలు బి రోజా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి వరలక్ష్మి మాట్లాడుతూ రాబోతున్న యూనివర్శిటీ పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి జయ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్ఏ

*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 31*



2022కు వీడ్కోలు చెపుతూ 2023కు మండల ప్రజలకు వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ శనివారం శుభాకాంక్షలు తెలిపారు నూతన సంవత్సరంలో మండల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లుతూ సమృది ్ధగా పంటలు పండాలని, ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధిలో తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఇటీవల మండలంలో చేపట్టిన పలు అబివృద్ధి పనులే నిదర్శనమన్నారు. యువతకు ప్రభుత్వం ఉపాది అవకాశాలు కల్పించే క్రమంలో వివిద శాఖలకు సంబందించి వందలాది ఉద్యోగ ప్రకటనలు యువత వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు.

## ఠాగూర్ లో ఘనంగా న్యూయర్ వేడుకలు




*వైరా,డిశెంబర్31,ప్రభాతవార్త:*

స్థానిక ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ 2021-22 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని అదేవిధంగా జూనియర్ కళాశాలలో ఎంపిపి, బైపిసి విభాగాల్లో రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించారని,డిగ్రీలో యూనివర్శిటీ మార్కులు సాధించచిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్సంక్రాంతి సునీత, డైరెక్టర్ సంయోగిత, ప్రిన్సిపాల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, మజీద్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత కలిగిన ఆదర్శ కమ్యూనిస్టు బందెల



*వైరా,డిశెంబర్31,ప్రభాతవార్త:*

నిబద్ధత కలిగిన ఆదర్శ కమ్యూనిస్టు బందెల పౌలు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో సోమవరం గ్రామంలో శనివారం సిపిఎం గ్రామ కార్యదర్శి బెజవాడ వీరభనరదం అధ్యక్షతన జరిగిన బందెల పౌలు సంస్మరణ సభలో పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ చిన్నతనం నుంచి మరణించే వరకు సిపిఎం పార్టీ జెండాతో ప్రజా ఉద్యమాల్లో భాగస్వామ్యం అయిన బందెల పౌలు వృత్తి రీత్యా కాంట్రాక్టర్‌గా ఉన్నప్పటికీ నిజాయితీతోపనిచేసి అధికారుల మన్ననలను పొందాడని, స్నేహానికి మంచి విలువ ఇచ్చే వ్యక్తిని ప్రజా ఉద్యమంలో అనేక ఆటుపోట్లు వచ్చిన నికాసైన కమ్యూనిస్టుగా నిలబడ్డాడని పౌలు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, ెంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, చెరుకుపల్లి కుటుంబరావు, బొంతు సమ త,బోడపట్ల రవీందర్, చింతనిప్పు చలపతిరావు, మల్లెంపాటి రామా రావు, మచ్చామణి,మల్లెంపాటి వీరభద్రం,వాసిరెడ్డివిద్యాసాగర్‌రావు పాల్గొన్నారు.

## అధికారులకు నూతన శుభాకాంక్షలు

*కామేపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:*

తహాశీల్దార్ కోట రవికుమార్,డిటి రహీంకు అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి సతీష్, ఎమ్మార్పీఎస్ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జీ పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ శనివారం కలిసి ముందస్తుగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. పగిడిపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ. .కుల,ఆదాయ,నివాస ధృవీకరణ పత్రాలను సకాలంలో విద్యార్ధులకు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆలీ అక్బర్, అటెండర్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ గాయత్రి, సైదులు, వీఆర్ఏల మండల అధ్యక్షుడు మానుకొండ సంపత్, హేమంత్, వీఆర్ఏలు, బావుసింగ్ మదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి ఐరా పుట్టినరోజు వేడుకలు



*వైరా,డిశెంబర్31,ప్రభాతవార్త:*

వైరా లయన్స్ సభ్యులు నూకల ప్రసాదరావు, అన్నపూర్ణ దంపతుల మనువరాలు నూకల అజయ్ షైను దంపతుల కుమార్తె పుట్టినరోజు వేడుకలు మిట్టపల్లి గార్డెన్‌లో కేక్ కటింగ్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. వైరా బస్టాండ్‌లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అన్నదాన కార్యక్రమాన్ని ఫాస్ట్ జిల్లా గవరర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ప్రారంభించి మాట్లాడుతూ పుట్టినరోజున అన్నదానం నిర్వహించడం పట్ల అభినందనలు తెలియజేశారు. అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అని అన్నారు. అనంతరం ఐరాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంబూరి మధు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వుంద్రు శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్, గజ్జల కృష్ణమూర్తి, నూకల శ్రీనివాసరావు, పెనుగొండ ఉపేందర్‌రావు, మిట్టపల్లి సత్యంబాబు, సంఘిశెట్టి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి నాగి, చింతోజు నాగేశ్వరరావు, చక్రవర్తి రామకృష్ణ, షేక్ పాషా, చింతలపూడి వెంకటేశ్వరరావు, రాయల అన్నపూర్ణ, నందిగామ సుజాత, మిట్టపల్లి పద్మజ, నూకల వాణిశ్రీ, గజ్జల మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం



*వైరా,డిశెంబర్31,ప్రభాతవార్త:*

వైరా శ్రీకోదండ రామాలయంలో శ్రీహరిహరసుత అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో చింతనిప్పు వెంకటయ్య, నంబూరి మధు, విజయలక్ష్మి దంపతులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలోఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వుంద్రు శ్యామ్‌బాబు, చింతోజు నాగేశ్వరరావు, మిట్టపల్లి సత్యంబాబు, పెనుగొండ ఉపేంద్రరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, నంబూరి రామారావు, శ్రీదేవి, మిట్టపల్లి నాగి, హనుమాయమ్మ, చింతోజు సీత తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు 2023 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



*వైరా,డిశెంబర్31,ప్రభాతవార్త:*

పిఆర్‌టియు వైరా మండల శాఖ ఆధ్వర్యంలో గత సంవత్సరం చేసిన కార్యక్రమాలను పొందుపరుస్తూ తయారు చేయించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైరా మండల శాఖ అధ్యక్షులు వెలిశెట్టి నర్సింహారావు కృషిని వైరా అభినందించారు. రాష్ట్రంలో అతి పెద్ద ఉపాధ్యాయ సంఘంగా అటు ప్రభుత్వానికి ఇటు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా పనిచేసే సంఘం పిఆర్‌టియు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, మండల పరిషత్ అధ్యక్షురాలు వేల్పుల పావని, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం, టిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, దార్న రాజశేఖర్, పిఆర్‌టియు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెలిశెట్టి నర్సింహారావు, వేమిరెడ్డి గోవదర్ధన్‌రెడినడ, పిఆర్‌టియు సీనియర్ బాధ్యులు యలమద్ది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## యూత్ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 31*

ఛలో ప్రగతిభవన్ ముట్టడికి వెళ్లకుండా సింగరేణి మండల యూత్ కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసినట్లు వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస నేతలు దారావత్ వినోద్, మేదర టోని తెలిపారు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం హైదరాబాద్‌కు బయలేర్దిన యూత్‌కాంగ్రెస్‌నాయకులు దారావత్ వినోద్, మేదర టోనీ, భీముడు, హీరాలాల , సేట్‌రాం, షబ్బీర్, కేలోతు శ్రీనివాస్‌లను కారేపల్లి పోలీసులకు అదపులోకి తీసుకున్నారు. రాష్ట్రంలో యువత ప్రశి ్నంచే హక్కును కోల్పోతుందన్నారు. కాంగ్రెస్ నేతల అరెస్ట్లను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఎన్ని నిర్బందాలైన ప్రజా పోరాటంలో తమ వంతు బాధ్యతను విస్మరించమని తెలిపారు. అరెస్ట అయిన నేతలను బేషరతుగా విడుదల చేయాలని కోరారు.

## ఎంఎల్ఏకు న్యూఇయర్ గ్రీటింగ్స్



*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 31*

మండలానికి చెందిన బిఆర్ఎస్ నేతలు శనివారం ఖమ్మంలో వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్‌ను కలసి నూతన సంవత్సర శుబాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో విశేష కృషి చేస్తున్న ఎంఎల్ఏ నియోకవర్గానికి మరిన్ని అభివృద్ధి పనులు రాబోయే పనులు పూర్తి చేస్తారని ఆశాబావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నేత అజ్మీర వీరన్న, వైరా ఆత్మ కమిటి చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, సొసైటీ డైరక్టర్ అడ్డగోడ అయిలయ్య, మార్కెట్‌కమిటి డైరక్టర్ వాంకుడోతు నరేష్ నాయక్ పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు



*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 31*

సింగరేణి మండలం పోలంపల్లికి చెందిన బిఆర్ఎస్ యువనాయకులు జర్పుల దోని పుట్టిన రోజు వేడుకల్లో శనివారం మండల బిఆర్ఎస్‌పార్టీ అద్యక్షులు పెదబోయిన ఉమాశంకర , ప్రధాన కార్యదర్శి ఇసా ్లవత్ బన్సీలాల్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేసారు కాగా పోలంపల్లి యువతకు షటీల్ గ్రౌండ్స్‌లో విద్యుత్ లైట్ల ఏర్పాటుకు సంబందించి వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ సింగరేణి జిఎంను కోరగా రూ. 20 వేల విలువగల 150వాట్స్ లైట్లను మండల బిఆర్ఎస్ కమిటి నేతలు దోనికి అందజేసారు. ఈ కార్యక్రమంలో మర్సకట్ల రోశయ్య, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో హిందూ సంఘాల నిరసన



**సత్తుపల్లి,డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

అయ్యప్ప స్వామి పుట్టుకపై నరేష్ అనే వ్యక్తి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం సత్తుపల్లి రింగ్ సెంటర్‌లో హిందూ కుల సంఘాల నాయకులు నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. అయ్యప్ప స్వామి పుట్టుక గురించి అనిచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ పై పీడీ యాక్ట కేసు నమోద చేయాలని డిమాండ్ చేస్తూ సత్తుపల్లి టౌన్‌లో మరియు తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలను అందజేయడం జరిగింది. హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హిందూ సభ్యులు, హరిహరాత్మజ అయ్యప్పస్వామి సభ్యులు మరియు కులాల విహెచ్‌పీ, హిందూ ధార్మిక ప్రచార సభ్యులు మరియు కులాలకు, పార్టీలకు అతీయుతంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసంపూడి శ్రీనివాస్, చల్లగుల్ల కృష్ణయ్య, కోరుకొండ వెంకటేశ్వరరావు, రేచర్ల చందు, సాయి పూజిత, శ్రీనివాస్, బోనగిరి కృష్ణారావు, ధార ఏకదాశమూర్తి, ఆచంట నాగస్వామి, శ్రీనివాస్, గట్టే వాసు,లతికే, లక్ష్మణరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సండ్ర నూతన సంవత్సర శుభాకాంక్షలు

**సత్తుపల్లి,డిసెంబర్ 31, ప్రభాతవార్త:**



సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023 నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సంవత్సర కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యాక్రమాలకు శ్రీకారం చుట్టే విధంగా కృషి చేస్తానని, నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు, దీవెనలు అందిస్తారని ఆశిస్తూ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు.

## కిష్టారం ఓసీలో నూతన సంవత్సర వేడుకలు



**సత్తుపల్లి,డిసెంబర్, 31,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కిష్టారం సింగరేణి ఓపెన్ కాస్టు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఫాస్టర్ జాన్ బాబూరావు ప్రార్ధనలు నిర్వహించగా, మైన్ ఆఫీసర్ ఎం. నర్సింహారావు ముందస్తుగా కేక్ కట్ చేసి కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం అంతా కూడా రక్షణతో అధిక బొగ్గు ఉత్పత్తులను సాధించి కిష్టారం మైన్‌కు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంవో ముక్కపాటి వెంకటేశ్వరరావు, మురళీ, ప్రకాష్, నాగేశ్వరరావు, వెంకటేష్, సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

## నేడు 30 కార్లలో ఖమ్మానికి తుమ్మల అభిమానులు

**తల్లాడ, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

తల్లాడ మండలానికి చెందిన తుమ్మల నాగేశ్వరరావు అభిమానులు శనివారం మండల పరిధిలోని మిట్టపల్లిలో సమావేశం అయ్యారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు నూతన సంవత్సర శుబాకాంక్షలు తెలియజేసేందుకు ఖమ్మంలోని ఆయన క్యాంపు ఆఫీసుకు 30 కార్లలో జనవరి 1న ఆదివారం ఉదయం బయల్లేరివెళ్తున్నట్లు చెప్పారు. ఉదయం 9 గంటలకు మిట్టపల్లి పెట్రోల్ బంక్ నుండి కార్లు బయల్దేరుతాయని చప్పారు. అభిమానులంతా సకాలంలో రావాలని కోరారు. ఈ సమావేశంలో దుండేటి వీరారెడ్డి, అనుమోలు బుద్ధిసాగర్, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, కొమ్మినేని ప్రభాకర్, కెవి, తవిడిశెట్టి యుగంధర్,పోట్రు దర్గయ్య, దీవెల బాబు, కొమ్మినేని అర్జునరావులు పాల్గొన్నారు.

## నాగయ్యకు నివాళులు

**తల్లాడ:** తల్లాడ హెల్త్ సూపర్వైజర్ కొత్త పెద్దపులయ్య తండ్రి నాగయ్య దశదిన కర్మ సందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో తల్లాడ సిహెచ్ఓ భాస్కర్, శివరాజు, పూనాటి రామారావు, టి బాబు, ఎండి బహదూర్, ఎం అప్పిరెడ్డి ఉన్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గానికి సండ్ర దొరికిన ఆణిముత్యం

**పెనుబల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లి నియోజకవర్గానికి దొరికిన ఆణిముత్యం అని కల్లూరు సిడిసి చైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. అలాంటి ఆణిముత్యానికి మరక అంటించాలని చూస్తే ప్రతి ఒక్కరికి ఇదే హెచ్చరిక అని అన్నారు. ఎమ్మెల్యే సండ్ర మహా వృక్షం అని, ఆ వృక్షాన్ని కదిలించాలనుకోవడం అవివేకం అన్నారు. వృక్షాన్ని కాదు కదా, దానికున్న ఆకును కూడా పీకలేరని అన్నారు. ఎమ్మెల్యే గురించి అవాకులు, చివాకులు పేల్చడం మానకపోతే ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన బుద్ధిచెబతారు, ఖబడ్దార్.. అన్నారు. ఎమ్మెల్యే సండ్ర ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం చేసే దిశగా ఆలోచనలు, నిబద్ధతతో పనిచేసే మనిషి అని, ఆయనపై దుర్భషలాడితే ఆకాశంపై ఉమ్మివేయడమేనని భూపాల్‌రెడ్డి తెలిపారు.

## ఈ నూతన సంవత్సరం పాల రైతులకు ఆర్థికంగా మేలు చేకూరాలి

### - అడవిమల్లేల సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్

**పెనుబల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



కృష్ణా మిల్క్ యూనియన్ లక్ష్మీపురం పాల కేంద్రం తనకు పాలు పోస్తున్న రైతాంగానికి నూతన సంవత్సర కానుకగా రైతులకు ఆర్థికంగా మేలు చేకూరేలా పది శాతం వెన్న ఉన్న లీటర్ పాల ధర రూ. 73/-లు ఉండగా జనవరి 2023 నుండి రూ. 78/-లకు పెంచడం జరిగింది. దీని ద్వారా పాల ఉత్పత్తిదారులకు ఎంతో మేలు జరుగుతుందని సంఘ అడవిమల్లేల పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు, సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్పత్తిదారులు, గ్రామ పెద్దలు తేళ్ళ ఆనందరావు, గుంట్రు రమేష్, కుమారి, నాగజ్యోతి, రాంబాబు, నాగరత్నం, సావిత్రి పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామిపై నరేష్ చేసిన వ్యాఖ్యలకు నిరసన

**తల్లాడ, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

అయ్యప్పస్వామిపై బైరీ నరేష్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తల్లాడలో బిజెపి నాయకులు, హిందువులు నిరసన తెలిపారు స్థానిక రింగ్‌రోడ్‌లో భక్తులు నిరసన తెలిపి నరేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల స్వామి, యద్దనపూడి శ్రీను, బాలాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు ఏరియాలో 104 శాతం బొగ్గు ఉత్పత్తి

**ఇల్లెందు, ప్రభాతవార్త :**




సింగరేణి ఇల్లెందు ఏరియాలో డిసెంబర్ నెలలో 104 శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. శనివారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 2022 నెలకు నిర్థేశించిన బొగ్గు ఉత్పత్తి 4.77 లక్షల టన్నులకు గాను 4.96 లక్షల టన్నుల బొగ్గు ఉత్తి చేసి 104 శాతంలో ఏరియా నిలిచిందన్నారు. అలాగే 3.48 లక్షల టన్నుల బొఓ్గ రైల్వే మార్గం ద్వారా, 0.71 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్‌సీహెచ్‌పి ద్వారా 1.34 లక్షల టన్నులు మొత్తం 5.53 లక్షల టన్నుల బొఓ్గ బట్వాడా చేశామన్నారు. డిసెంబర్ నెలలో 94 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామని తెలిపారు. రక్షణతో కూడి బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడం పట్ల సంబంధిత అధికారులు, ఉద్యోగులను, సూపర్‌వైజర్లను జీఎం ప్రత్యేకంగా అభినందించారు. విలేకరుల సమావేశంలో ఏజీఎం (ఐఈడి) ఎం.గిరిధరరావు, ఎంటి పర్సనల్ సాయిస్వరూప్‌లు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని, ప్రతి ఒక్కరు తమ జీవిత లక్ష్యంతో ఉన్నతమైన విలువలతో జీవించాలని ఎమ్మెల్యే కోరారు. భగవంతుని ఆశీస్సులు నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలపై ఉండి వారి ఆశయాలను సాధించే విధంగా 2023 చూడాలని ఆమె కోరారు.




## 58, 59 జీవోల పట్టాలు పంపిణీకి సిద్ధం

**కల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 58 మరియు 59 జీఓ ప్రకారం ఆక్రమణ, సక్రమణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గత రెండు నెలల నుంచి డివిజన్ పరిధిలోని ఏన్కూరు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాలలో 58 జీవోలో నిరుపేదలు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని 574 మంది గృహాలు నిర్మించుకొని నివశిస్తున్నారని అలాంటి వారికి సర్వే నిర్వహించి పట్టాలు ఇచ్చేందుకు లబ్దిదారుల జాబితా సిద్ధం చేసినట్లు కల్లూరు ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ తెలిపారు. అదే విధంగా 59 జీవో ప్రకారం డివిజన్ పరిధిలోని 1259 మంది అర్హుల జాబితా సిద్ధం చేసినట్లు ఆర్డీఓ తెలిపారు. వారందరూ మూడు విడతలుగా ప్రభుత్వ నిబంధన ప్రకారం నగదు చెల్లించినట్లైతే పట్టాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. ఈ ప్రక్రియ కొద్దిరోజుల్లో పూర్తి కానున్నట్లు ఆర్డీఓ తెలిపారు.

## ఐదుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు



**కల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని ఎర్రబంజర్, వాచానాయక్ తండా గ్రామాలలో గుడుంబా తయారుచేస్తున్న ఐదుగురిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు అల్లూరి సీతారామరాజు, సిబ్బంది శ్రీనివాసరావు శనివారం తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ ముందు ప్రవేశపెట్టారు. మరోసారి నిషేధిత సారా తయారుచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎర్రబంజర్‌లో ముగ్గురిపై, వాచ్యానాయక్ తండాలో ఇద్దరిపై సమాచారం మేరకు కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్‌శాఖ అధికారులు తెలిపారు. గ్రామాల్లో గుడుంబా తయారుచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్‌శాఖ ఎస్సై హెచ్చరించారు. ఎలాంటి వారినైనా వదిలేది లేదన్నారు.

## మర్లపాడులో పౌర హక్కులపై అవగాహన సదస్సు



**కల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

షెడ్యూల్ కులముల హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో సర్పంచ్ మోదుగు యశోద అధ్యక్షతన ఏర్పాటు చేసిన షెడ్యూల్ కులముల శాఖ ఆధ్వర్యంలో పౌరహక్కులపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సదస్సుకు తహశీల్దార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చట్టాలు, హక్కులు, బాధ్యతలు, విధులు, ప్రవర్తన నియామవళిని అందరూ తెలుసుకుని ఉండాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా చట్టానికి లోబడి నడుచుకోవాలని కోరారు. ఎస్సై బి. కొండలరావు, ఎస్సీ సంక్షేమ మండల అధికారి స్టాలిన్, గ్రామ ప్రముఖులు వీరయ్య, ఆర్ఐ స్టాలిన్, పాలకవర్గ ప్రజలు పాల్గొన్నారు. ముందస్తుగా గ్రామ ప్రజలకు అధికారులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బ్రహ్మయ్య



**నేలకొండపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం, అభివృద్దే పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ధ్యేయమని నేలకొండపలి ్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. శనివారం నేలకొండపలి ్ల నందు 2023 నూతన సంవత్స రం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం ప్రజలు క్షేమంగా ఉండాలని నిరంతరం కోరుకునే ప్రజా నాయకుడు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి అని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి నియోజకవర్గంను అన్ని రకాలుగా అభివృద్ది చేసారని ఆయన చెప్పారు. నియోజకవర్గంలోని అనేక రహదారులను శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సొంత నిధులు వెచ్చించి అభివృద్ది పర్చారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పైనంపలి ్ల, నేలకొండపలి ్ల పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, నేలకొండపలి ్ల ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్థానిక వివిద దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, బాజా నాగేశ్వరరావు, కూరాకుల నాగేశ్వరరావు, నేలకొండపలి ్ల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, గార్లపాటి నర్సి ంహారావు, అనగాని నర్సి ంహారావు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, మోర మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# నిన్నటి వరకు నేర్చుకున్నాం... రేపటి కోసం ఆలోచిద్దాం...





**ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** ఎన్నో ఆశలను మోసుకొస్తున్న కొత్త సంవత్స రానికి స్వాగతం పలుకుతూ నూతన సంవత్స ర వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డా॥ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. చిన్నటి వరకు నెర్చుకున్నాం. ఇకరేపటి కోసం ఆలోచిద్దాం అఇన, కొత్త సంత్స రంలో విద్యార్థులు నూతన ఉత్సా హంతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ నూతన లక్ష్యాలు ఎంచుకొని ఆ లక్ష్యం దివగా విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు నూతన సంవత్స ర క్యాలెండర్లను, మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల అధిపతి వై వెంకటేశ్వరరావు,సీఆర్వో మురళీకృష్ణ, ప్రిన్సి పల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సి పల్ శ్రీదేవి, అకాడమిక్ ఇన్‌చార్జి ముస్తాఫా, ఐఐటీ ఇన్‌చార్జి అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జి చార్లెస్, ట్రాన్స్ ఫోర్ట్ ఇన్‌చార్జి సందీప్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు







**ఖమ్మం (విద్యావిభాగం, ప్రభాతవార్త :** ఖమ్మం నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో నూతన సంవత్స ర వేడుకలను చిన్నారులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభకాంక్షలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్త పరిచారు. పాత సంవత్స రానికి వీడ్కొలు పలుకుతూ కొత్త సంవత్స రానికి స్వాగతం పలుకుతూ పాఠశాల ప్రాంగణమంతా ఆనందోత్సా హాల మధ్య కేకులు కట్ చేస్తూ కేకులు తినిపించుకుంటూ చిన్నారులు ఒకరికొకరు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ కేరింతలు కొట్టారు. గత సంవత్స రం అనుభూ తులను స్మరించుకుంటూ నూతన సంవత్స రానికి శుభాకాంక్షలు అందజేస్తూ సరస్వతి కటాక్షం తమపై ఉండాలని ప్రత్యేకమైన ప్రార్ధనలు చేశారు. తమ చదువులు ప్రశాంతంగా కొనసాగాలని సరస్వతి కటాక్షం తమపై ఉండాలని చిన్నారులు పాఠశాల ప్రాంగణలో కేకులు కట్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ.... నూతన సంవత్స రం అందరికీ కలిసి రావాలని కరోనా మహమ్మారి మళ్లీ దరిచేరకుండా ఆ భగవంతుని ఆశీస్సులతో నూతన సంవత్స రం సజావుగా సాగాలని, చదువుల తల్లి సరస్వతి దేవి చల్లని దీవెనలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సి పాల్ విజయకుమారి, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కోచ్ ఫ్యాక్టరీపై బిజెపి ద్వంద వైఖరి

## కేంద్రంలో అధికారంలో ఉండి ధర్నాలు హాస్యాస్పదం



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై బిజెపి ద్వంద వైఖరి అవలంభిస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో హనుమకొండ జిల్లాలోని పార్టీ శాఖ కార్యారదుల సమావేశం జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉండి జిల్లాలో రైల్వే ప్రాజెక్టులపై బిజెపి చేయడం ధర్నాలు హాస్యాస్పదంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం ఇచ్చిన హామీలను మోడి ప్రభుత్వం తుంగలో తొక్కిందని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీతో పాటు బయ్యారంలో నిర్లక్ష్యం వహించారని అన్నారు. ఏనాడు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పట్టణి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రానికి న్యాయంగా రావలసిన నిధులను కూడా విడుదల చేయలేదని అన్నారు. బిజెపి నాయకులకు దమ్ముంటే తాము అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి కోచ్ ఫ్యాక్టరీతో పాటు రైల్వే పరిశ్రమలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. విభజన హామీలను అమలు చేయడంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు అధిక నిధులను తీసుకు వచ్చి బిజెపి నాయకులు చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సూచించారు. కోచ్ ఫ్యాక్టరీ, ఇతర రైల్వే పరిశ్రమల సాధనకు సిపిఐ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, దుప్పటి సాంబయ్య, జిల్లా నాయకులు కొట్టెపాక రవి, రాసమల్ల దీన, మాలోతు శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# మహిళా కాంగ్రెస్ న్యూఇయర్ వేడుకలు



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో న్యూయియర్ వేడుకలను పార్టీ కార్యాలయంలో మన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గీసుగొండ ఎంపిపి సౌజన్య, కూచన రవళికి, భారతిలకు హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెష్ అధ్యక్షురాలు బంక సరళ శాలువాలతో సన్మానించారు. సరళ మాట్లాడుతూ గత 20 సంవత్స రాల నుండి వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ లేడు కాబట్టి మహిళలందరు కలిసి ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి నాయిని రాజేందర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని అన్నారు. హ్యాఇ న్యూయియర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగపూరి లలిత, తాళ్లపెల్లి మేరి, గాండ్ల స్రవంతి, స్వరూప, దోర్తి, మండల సంధ్య, భాగ్యలక్ష్మి, మౌనిక, అనిత, రాజ్యలక్ష్మి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో గవర్నింగ్ బాడీ సమావేశం



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 31 ప్రభాతవార్త :** కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎనిమిదవ గవర్నింగ్ బాడీ సమావేశం శనివారం కళాశాల ప్రిన్సి పాల్ ఛాంబర్‌లో గవర్నింగ్ బాడీ చైర్మన్ కేయూ మాజీ ఉపకులపతి ఆచార్య ఎన్.లింగమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 2022-23 విద్యాసంవత్స రానికి చేపట్టిన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. 2022-23 విద్యాసంవత్స రానికి అకాడమిక్ క్యాలెండర్‌ను ఆమోదించారు. 2021-22 ఆర్థికసంవత్స రం ఆదాయం, ఖర్చులు, పరీక్షల ఫలితాల విడుదలపై కొత్తగా మారిన సిలబస్ ప్రకారంగా పుస్తకాల కొనుగోలు డిగ్రీ స్థాయిలో పీజీస్థాయిలో వివిధ జర్నల్స్, పరీక్షలు, పుస్తకాలు, ఇతరత్ర మెటీరియల్ కొనుగోలుపై చర్చించారు. లైబ్రరీకి విషయాలపై ,డిజిటల్ ప్రాజెక్టర్ల కొనుగోలు, 25కంప్యూటర్ల కొనుగోలు, ఆల్ ఇన్‌వన్ ప్రింటర్స్ లైబ్రరీలో ప్రింటర్లను ఏర్పాటు చేయడంపై చర్చించారు. కళాశాల బిల్డింగ్ పరిస్థితిపై అధ్యయనం చేయడానికి ఎన్ఐటీ నుంచి పలువురు ఎక్స్పర్ట్స్ చే పరీక్ష చేసి రిపేరు చేయడానికి బాడీలో చర్చించి ఆమోదింపచేశారు. సమావేశంలో కళాశాల ప్రిన్సి పాల్ గవర్నింగ్ బాడీ సెక్రటరీ ఆచార్య బన్న ఐలయ్య, పాలకమండలి సభ్యురాలు ఆచార్య టి.సుమతి ఉమామహేశ్వరి, కేయూ సామాజిక శాస్త్రాల డీన్ ఆచార్య టి.శ్రీనివాస్, చార్టెడ్ అకౌంట్ త్రిపురనేని గోపిచంద్, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సి పాల్ హనుమంతు, సహాయక రిజిస్టర్ కిష్టయ్య, డాక్టర్ రాజు, గిరిప్రసాద్ పాల్గొన్నారు.

# నరేష్ దిష్టిబొమ్మ దగ్ధం

**జనగామ టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ దిష్టిబొమ్మను శనివారం దగ్ధం చేశారు. కొడంగల్ నియోజకవర్గం రావులపల్లి గ్రామంలో బీఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణలో బైరి నరేష్ నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు అని చెప్పుకుంటూ హిందూ సమాజంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ శ్రీఅయ్యప్పస్వామి పైహిందూ దేవతల చరిత్రపై అసభ్యంగా మాట్లాడుతూ అయ్యప్పస్వామి పుట్టుకపై చెప్పుకోలేని విధంగా హిందూవుల మనోభావాలను దెబ్బతీస్తూ మాట్లాడిన అతనిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.


# పర్ణశాలలో ముక్కోటి ఏర్పాట్లు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా మండలపరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలకు విచ్చేసే భక్తుల కొరకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. దేవాదాయ శాఖ, గ్రామపంచాయతీ, ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. జనవరి 01వ తేదీన శ్రీసీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవం సందర్భంగా గోదావరి నదీ తీరాన హంస వాహనాన్ని సిద్ధం చేశారు. అలాగే జనవరి 02 ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.





గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శానిటేషన్, క్లోరినేషన్ పనులను నిర్వహించారు. పుష్కరఘాట్‌లను శుభ్రం చేసి తాత్కాలిక డ్రెస్సింగ్ రూంలు, తాత్కాలిక మరుగుదొడ్లను నిర్మించారు. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో గోదావరి నదీతీరం వద్ద భక్తులు పుణ్యస్నానం ఆచరించే సమయంలో ఎటువంటి ప్రమాదాలు సంబవిం చకుండా హెచ్చరిక బోర్డులను, వలలను ఏర్పాటు చేశారు. అలాగే గజ ఈతగాళ్ళను కూడా సిద్ధంగా ఉంచారు. దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు. దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో ముత్యాలరావులు ప్రతిరోజు పర్ణశాలలో జరుగుతున్న ఏర్పాట్లపై పర్యవేక్షించారు. ముక్కోటికి పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.



# కొత్త ఆశయాలతో స్వాగతం పలుకుదాం

## - అందరూ సుఖ సంతోషాలతో బాగుండాలి
## - కరోనా వేళ అప్రమత్తత అవసరం
## - లోక్‌సభా పక్ష నేత, ఎంపీ నామా నాగేశ్వరరావు

కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:



పాత ఏడాదికి గుడ్‌బై చెప్పి కొత్త సంవత్సరానికి ఉప్పొంగిన ఉత్తేజం, ఉత్సాహంతో స్వాగతం పలుకుతూ ఇంటిల్లిపాది ఆనందం, సంతోషంతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు యావత్ తెలంగాణ ప్రజానీకానికి ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శనివారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్ష తెలిపారు. గతానికి స్వస్తి పలికి, కొత్త ఏడాదికి స్వాగతం పలుకుదామని, ప్రతీ ఒక్క కుటుంబం నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, ఆర్థిక పుష్టితో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులంతా ఆహ్లాదకరంగా సంతోషంగా ప్రశాంత వాతావరణంలో కొత్త సంవత్సర వేడుకలను ప్రేమ పూర్వకంగా జరుపుకోవాలని నామా పేర్కొన్నారు. కొత్త సంవత్సరం వేళ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల జాతర కొనసాగిస్తూ కొత్త సంవత్సరం నిరుద్యోగ యువతకు తీపి కబురందించారన్నారు. గ్రూప్ 1,2,3,4 నోటిఫికేషన్ల ద్వారా వేలాది పోస్టుల నింపారని, ఇప్పటి వరకు టీఎస్‌పీఎస్సీ ద్వారా 17,457 ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. కేసీఆర్ మార్గనిర్దేశంతో రాష్ట్ర మెడికల్ బోర్డు తాజాగా, 5402 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు.

# అధికారులకు, గిరిజన ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ ఏరియాలో పనిచేయుచున్న ఉద్యోగులకు, ఆదివాసీ గిరిజన కుటుంబాలకు, విద్యార్ధిని, విద్యార్ధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం గిరిజనులందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, కరోనా మహమ్మారి జాగ్రత్తలు తీసుకుంటూ, గోదావరి వరదలు ఉధృతంగా ఉన్న వాటిని కూడా లెక్కచేయకుండా గిరిజనులకు అభివృద్ధి ఫలాలు అందించిందుకు అహర్నిశలు పనిచేశారని అన్నారు. శనివారం తన ఛాంబర్ నుండి ఆయన మాట్లాడుతూ .. 2022 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2023 సంవత్సరానికి అడుగుపెడుతున్న సందర్భంగా గత సంవత్సరంలో గిరిజనులకు అందించే అభివృద్ధి



ఫలాలను బేరీజు వేసుకుని లోటుపాట్లను సరిదిద్దుకుని, 2023 నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా కొత్త వరవడితో ప్రతి శాఖలోని యూనిట్ అధికారులను సమన్వయం చేసుకుని, గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా విద్య, వైద్యం, ఇంజనీరింగ్, వ్యవసాయం, ఉద్యానవనం, కరెంటు, ట్రైకార్, భవిత, జీసీసీ, పీఎంఆర్సీ, అన్ని శాఖల అభివృద్ధి ఫలాలు గిరిజనులకు అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అదేవిధంగా నవంబర్ 28 నుండి డిశంబర్ 1 తారీఖు వరకు కిన్నెరసానిలో నిర్వహించిన సిక్స్త్ ఇంటర్ఈటీ లీగ్ టోర్నమెంట్‌లను అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సహకారంతో విజయవంతంగా జరిగేలా కృషి చేశారని అన్నారు. ప్రతి యూనిట్ అధికారులు తమకు సంబంధించిన లక్ష్యాలకనుగుణంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతూ, మరి యొక్కసారి అన్ని శాఖల అధికారులు, ఐటిడిఏ కార్యాలయం సిబ్బందికి, ఏజెన్సీ ఏరియాలోని ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు, వసతి గృహ సంక్షేమ అధికారులకు, పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు అన్ని తెగల ఆదివాసీ సంఘాల గిరిజన నాయకులకు, గిరిజన ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముక్కోటి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి

## - జిల్లా కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:



ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ అనుదీప్ అన్నారు. ముక్కోటి ఉత్సవాలపై శనివారం అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. భక్తులు మన్ననలు పొందేలా ఏర్పాట్లు ఉండాలని, అధికారులు సమన్వయంతో పని చేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. తప్పిపోయిన భక్తులు సమాచారాన్ని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన 08743-232444 కాల్ సెంటర్‌కు వివరాలు అంజదేయాలని చెప్పారు. పారిశుధ్య పనుల నిర్వహణకు 400 మంది ప్రత్యేక సిబ్బందిని నియమించి శానిటేషన్ మెటీరియల్ సిద్ధంగా ఉంచామని అన్నారు. అదనపు పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని, ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు నిర్వహించాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈవో శివాజీ, విద్యుత్‌శాఖ ఎస్ఈ రమేష్, డీపీవో రమాకాంత్, వైద్యాధికారి శిరీష, మత్స్యశాఖ అధికారి వీరన్న, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, ఆర్డీవోలు రత్నకల్యాణి పాల్గొన్నారు.

# ఈ నెల 7 నుండి కేసీఆర్ కప్ క్రీడాపోటీలు

## -కర పత్రం ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31:
పినపాక నియోజకవర్గం మణుగూరులో రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో బీఆర్ఎస్ పార్టీ కల్చరల్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 7 నుండి కేసీఆర్ కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేసీఆర్ కప్ క్రీడా పోటీల కర పత్రం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాలీబాల్, షెటిల్, చెస్, క్యారమ్,



2 కే రన్, 3 కే రన్, 5 కే రన్‌తోపాటు ప్రత్యేక క్రీడలు టగ్‌వార్ టెన్నికాయిట్, మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్ వంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 13న ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ ఉంటుందని, అనంతరం డ్యాన్ పోటీలు ఉంటాయని అన్నారు. ఈ నెల 5 లోపు ఎంట్రీ చేసుకున్న క్రీడాకారులు మాత్రమే పోటీలో అర్హులని అన్నారు. పినపాక నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో 7 మండలాల క్రీడాకారులు పాల్గొనాలని కోరారు.

# రెజోనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం,డిసెంబర్ 31, ప్రభాతవార్త :



స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజోనెన్స్ స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ చిన్నారులు డ్యాన్సులతో పాటలతో ఉత్సాహంగా కేరింతలు కొడుతూ ఆనందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లా డుతూ కొత్త సంవత్సరంలో ఇంకా కొత్త విషయాలు తెలుసుకుని మంచి అలవాట్లు అలవర్చుకుని అపజయలులేని ఉత్సాహంతో ముందుకు సాగాలని, అనుభవాల స్ఫూర్తితో ఈ సంవత్సరం మరెన్నో విజయాలను సాధజంచి మీరు మరీంత ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. స్కూల్ ప్రధానో పాధ్యాయులు ఎం ప్రసన్నరావు, ఉపాధ్యాయులు ఉపాధ్యేయేతర సిబ్బంది పాల్గొన్నారు.